



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 283 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 19 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 283 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE THU 19 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



# ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది

## చంద్రబాబు.. మీకు ఊడిగం చేయడానికే కమ్మవారు పుట్టారా?

- కుమ్మవారు మా పార్టీలో ఉంటే నీకేంటి అభ్యంతరం ?
- వైయస్ఆర్‌సీపీలోని కమ్మవారిని చంద్రబాబు టార్గెట్ చేసి వేధిస్తున్నారు
- వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ ఆగ్రహం
- సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సీఎం
- ఏపీలో అభివృద్ధి, సంక్షేమం ఏదీ లేదు
- రెడ్‌బుక్ రాజ్యాంగం? మాత్రమే నడుస్తోంది
- అనుకూలమైన పోలీసులను ఎన్నికల ఫలితాల వేళ నియమించుకున్నారు
- కూటమిని గెలిపించుకునేందుకు అన్యాయాలు చేశారు
- రెంటపాళ్ల ఉపసర్పంచ్ నాగమల్లేశ్వరరావును అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజు పీఎస్‌కు తీసుకెళ్లారు
- టీడీపీకి అనుకూల ఫలితలు రావడంతో నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేశారు




పెన్ పవర్ డెస్క్: చంద్రబాబు.. మీకు ఊడిగం చేయడానికే కమ్మవారు పుట్టారా?, కుమ్మవారు మా పార్టీలో ఉంటే నీకేంటి అభ్యంతరం అంటూ వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిలదీశారు. వైయస్ఆర్‌సీపీలోని కమ్మవారిని చంద్రబాబు టార్గెట్ చేసి వేధిస్తున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబుకి ఊడిగం చేయడానికి సిద్ధంగా లేడనే దేవినేని అవినాష్‌ను వేధిస్తున్నారని, ఏం పాపం చేశాడని వల్లభనేని వంశీని జైల్లో పెట్టి వేధిస్తున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు శాడిజానికి వల్లభనేని వంశీ బాధపడుతున్నాడని,

వివరాలు 2లో..

## పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనలో ఇద్దరి మృతి

- ఏటుకూరు వద్ద కాన్వాయ్ ఢీకొని వృద్ధుడు సింగయ్య మరణం
- సత్తెనపల్లిలో తోపులాటలో ఊపిరాడక జయవర్ధన్ రెడ్డి మృతి



వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా పర్యటనలో తీవ్ర విషాద సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ పర్యటనలో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, ఈ ఉదయం జగన్ కాన్వాయ్‌లోని ఓ వాహనం ఏటుకూరు బైపాస్ వద్ద సింగయ్య అనే వృద్ధుడిని ఢీకొట్టింది.

వివరాలు 2లో..

## కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ

- కేంద్రమంత్రి పాశ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన లోకేశ్
- రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి
- ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని పాశ్వాన్ హామీ
- 'యువగళం' పుస్తకాన్ని చిరాగ్ పాశ్వాన్‌కు అందించిన లోకేశ్



పెన్ పవర్ డెస్క్:పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తో మంత్రి లోకేశ్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, డేట్స్ వంటి పండ్ల తోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే, పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలని లోకేశ్ కోరారు.

వివరాలు 2లో..

## చంద్రబాబుకు భయం పుట్టాలి: కార్యకర్తలకు చెవిరెడ్డి వాయిస్ మెసేజ్



- ఏపీ మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి అరెస్ట్
- శ్రీలంకకు వెళుతుండగా బెంగళూరులో అరెస్ట్
- జగన్ వెంట నడిచేవారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్న చెవిరెడ్డి
- సంబంధం లేని కేసులో తనను ఇరికించారని మండిపాటు
- పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని శ్రేణులకు పిలుపు

వివరాలు 2లో..

## ఇజ్రాయెల్‌లో తెలంగాణ వ్యక్తి మృతి.. బాంబుల మోతకు ఆగిన గుండె!



- ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధ వాతావరణంలో జగిత్యాల వాసి మృతి
- ఉపాధి కోసం రెండేళ్ల క్రితం ఇజ్రాయెల్ వెళ్లిన రవీందర్
- బాంబు దాడుల శబ్దాలకు గుండెపోటుతో మరణించినట్లు సమాచారం
- మృతదేహం తరలింపుపై కుటుంబ సభ్యుల ఆందోళన
- ప్రభుత్వం ఆదుకోవాలని రవీందర్ భార్య విజ్ఞప్తి

వివరాలు 2లో..

## జీ7 వేదికగా ఏఐ డీప్‌ఫేక్‌లపై ప్రధాని మోదీ ఆందోళన

- ఏఐ రూపొందించిన కంటెంట్‌కు వాటర్‌మార్క్ ఉండాలని సూచన
- ఏఐ సమస్యల పరిష్కారానికి ప్రపంచస్థాయి పాలన అవశ్యమని ఉద్ఘాటన
- పునరుత్పాదక ఇంధన వనరులతోనే సాంకేతికత ఆధారిత సమాజ నిర్మాణం సాధ్యమని వెల్లడి
- భారత్ టెక్నాలజీని ప్రజలకు చేరువ చేసి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిందని వివరణ



పెన్ పవర్ డెస్క్:ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పరిజ్ఞానం వల్ల తలెత్తుతున్న సవాళ్లు, ముఖ్యంగా డీప్‌ఫేక్‌ల వ్యాప్తిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కెనడాలోని ఆల్‌బెర్టాలో జరుగుతున్న జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఏఐ ద్వారా రూపొందించే

వివరాలు 2లో..

## కేసీఆర్, జగన్ నా ఫోన్ ట్యాప్ చేయించారు...

### రేవంత్, చంద్రబాబు విచారణను వేగవంతం చేయాలి

- తన వ్యక్తిగత సంభాషణలు దొంగచాటుగా విన్నారన్న షర్మిల
- ఇది వ్యక్తిగత గోప్యతకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్య
- ఇంతటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడతారా అని ప్రశ్న

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్‌లపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను ట్యాప్ చేశారని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆమె మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ఆమె తీవ్ర ఆగ్రహం

వివరాలు 2లో..



## కాన్వాయ్ ఢీ కొట్టి ఆగకుండా వెళ్లడం దుర్మార్గం, జగన్ స్వార్థ రాజకీయానికి నిండు ప్రాణం బలి

- జగన్ కాన్వాయ్ వాహనం ఢీకొని వృద్ధుడి మృతిపై మంత్రి గొట్టిపాటి ఆగ్రహం
- వైసీపీ నేతల నిర్లక్ష్యం వల్లే సింగయ్య మరణించారని ఆరోపణ
- "వై నాట్ 175" వ్యాఖ్యలతోనే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని విమర్శ
- జగన్ పరామర్శలు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని గొట్టిపాటి వ్యాఖ్య
- జగన్ మోసపు మాటలను ప్రజలు నమ్మరని మంత్రి స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహారశైలిపై రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. జగన్ స్వార్థ రాజకీయాల కారణంగా అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు పర్యటనలో జగన్ కాన్వాయ్‌లోని

వివరాలు 2లో..

## వాహనదారులకు తీపికబురు.. కేంద్రం కీలక ప్రకటన!

- కేంద్రం నుంచి ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్ ప్రకటన
- ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నుంచి అమలు
- వార్షిక పాస్ ధర రూ.3000గా ఖరారు
- ఏడాది లేదా 200 ట్రిప్పుల వరకు చెల్లుబాటు
- కార్లు, జీపులు, వ్యాన్ల వంటి నాన్-కమర్షియల్ వాహనాలకు వర్తింపు
- త్వరలో యాక్టివేషన్ లింక్ అందుబాటులోకి

పెన్ పవర్ డెస్క్:జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఫాస్టాగ్ వినియోగదారుల కోసం ప్రత్యేకంగా వార్షిక పాస్‌ను తీసుకురానున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో లక్షలాది మంది ప్రైవేటు వాహనదారులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది. ముఖ్యంగా తరచూ జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఈ పాస్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

### కేవలం రూ. 3వేలకే ఫాస్టాగ్ వార్షిక పాస్

ఈ నూతన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి

వివరాలు 2లో..




## ఇజ్రాయెల్ శిక్ష అనుభవించాల్సిందే.. ఇరాన్ ఎప్పటికీ లొంగదు

- ఇజ్రాయెల్ దాడి చేసి పెద్ద తప్పు చేసిందన్న ఇరాన్ సుప్రీం లీడర్
- ఇజ్రాయెల్‌కు శిక్ష తప్పదని అయతొల్లా అలీ ఖమేనీ స్పష్టం
- ట్రంప్ తరహా బెదిరింపులకు ఇరాన్ లొంగిపోదని వెల్లడి
- అమెరికా సైన్యం జోక్యం చేసుకుంటే భారీ మూల్యం తప్పదని హెచ్చరిక

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# పొలిటికల్ "గేమ్" ఛేంజర్

పోలవరం ప్రాజెక్టు ఇంత వరకూ పూర్తి కాలేదు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదాగా ప్రకటించింది. అయితే 2014లో ఏర్పాటయిన తెలుగుదేశం ప్రభుత్వం కానీ, 2019 లో ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం కానీ పూర్తి చేయలేకపోయింది. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తి చేసి సాగునీరు అందిస్తామని చెబుతుంది. అయితే పోలవరం పూర్తికాకముందే ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల్లో మంట పుట్టిస్తుంది. పోలవరమే పూర్తిచేయలేని ప్రభుత్వాలు ఈ బనక చర్ల ప్రాజెక్టును ఏ మేరకు పూర్తి చేస్తాయన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది.

**ఎనభై వేల కోట్ల రూపాయలు...**

బనకచర్ల ప్రాజెక్టు అంచనా వ్యయమే ఎనభై వేల కోట్ల రూపాయలు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పట్లో సహకరించే పరిస్థితి లేదు. అదే సమయంలో పోలవరం ప్రాజెక్టుతో పాటు అమరావతి రాజధాని నిర్మాణ పనులను కూడా వేగంగా పూర్తి చేయాలి. ఇటువంటి పరిస్థితుల్లో బనకచర్ల ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ అని చంద్రబాబు చెబుతున్నప్పటికీ, రాయలసీమకు గోదావరి నీటిని తరలించేందుకు అంటున్నప్పటికీ ఆచరణలో ఎంత వరకూ సాధ్యమన్న కామెంట్స్ ఆంధ్రప్రదేశ్ లోనే వినిపిస్తున్నాయి. ఎనభై వేల కోట్ల రూపాయల నిధుల సేకరణతో పాటు భూములను రైతుల నుంచి సేకరించడం కూడా ప్రస్తుత ప్రభుత్వానికి బనకచర్లప్రాజెక్టు విషయంలో సవాల్ గా మారనుంది.

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు...**

బనకచర్ల ప్రాజెక్టును చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు అనుమతి ఇవ్వాలంటూ ప్రధాని మోదీతో పాటు కేంద్రమంత్రులు అమిత్ షా, సీఆర్ పాటిల్‌కు అనేకసార్లు వినతి చేశారు కూడా. ఈ క్రమంలో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తొలి అడుగుపడింది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్ర పర్యావరణ నిపుణుల అంచనాల కమిటీ మంగళవారం సమావేశమయింది.పర్యావరణ అనుమతులపై ఈ సమావేశంలో చర్చించారు. ప్రొఫెసర్ చక్రపాణి నేతృత్వంలో ఈ కమిటీ ఏర్పాటు అయ్యింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ఈ కమిటీ సమావేశమైంది. ఇందులో భాగంగా ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను ఈ కమిటీ పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల కలిగే పర్యావరణ ప్రభావాన్ని కమిటీ అంచనా వేయనుంది. తర్వాత కేంద్ర ప్రభుత్వానికి బనకచర్ల ప్రాజెక్టుపై నివేదిక సమర్పించనురి.

**తెలంగాణ అభ్యంతరాలు...**

అయితే బనకచర్ల ప్రాజెక్ట్‌ను అనుమతించకూడదని, రిజెక్ట్ చేయాలంటూ తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడి ఈఏసీకి లేఖ రాశారు. తెలంగాణ ప్రభుత్వం అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఈ ప్రాజెక్టును చేపడుతున్నారని తెలిపారు. గోదావరి నీటిని కృష్ణలో కలిపేందుకు ప్రయత్నం చేస్తున్నారని, దీని వల్ల తెలంగాణ హక్కులను హరించినట్లు అవుతుందని తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చెబుతుంది. మరొక వైపు ప్రస్తుతమున్న తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విపక్షమైన బీఆర్ఎస్ నుంచి కూడా వత్తిడి పెరుగుతంది. ఈ నేపథ్యంలో నేడు ఉత్తమ్ కుమార్ రెడ్డి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పోలవరమే పూర్తి కాకుంటే... బనకచర్లపై ఈ రగడ ఏందని ఏపీ నేతలు అంటున్నప్పటికీ మొత్తం మీద బనకచర్ల పొలిటికల్ గేమ్ ఛేంజర్ గా మారిందనే చెప్పాలి.ం

## వాహనదారులకు తీపికబురు..

## కేంద్రం కీలక ప్రకటన!

- మొదటి పేజీ తరువాయి

తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ విషయాన్ని ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. ఈ వార్షిక పాస్ పొందాలనుకునేవారు రూ.3000 చెల్లించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ పాస్ యాక్టివేట్ చేసుకున్న నాటి నుంచి ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకు చెల్లుబాటు అవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ రెండింటిలో ఏది ముందుగా పూర్తయితే, అప్పటితో పాస్ గడువు ముగుస్తుంది. ప్రస్తుతం ఈ సౌకర్యం కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణిజ్యేతర (నాన్-కమర్షియల్) వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని గడ్కరీ తన పోస్ట్‌లో వివరించారు.
దేశవ్యాప్తంగా ఉన్న అన్ని జాతీయ రహదారులపై ఈ వార్షిక పాస్ చెల్లుబాటు అవుతుందని కేంద్రమంత్రి తెలిపారు. పాస్‌ను యాక్టివేట్ చేసుకోవడానికి త్వరలోనే ఒక ప్రత్యేక లింక్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన చెప్పారు. ఈ లింక్ 'రాజ్‌మార్గ్' యాప్‌తో పాటు ఎన్‌హెచ్ఏఐ (భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ), ఎంఓఆర్‌టీహెచ్ (రహదారి రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ) అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.వాప్రయాణికుల నుంచి చాలాకాలంగా వస్తున్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని ఈ వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు గడ్కరీ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల టోల్‌ప్లాజాల వద్ద రద్దీ తగ్గడమే కాకుండా టోల్ రుసుముకు సంబంధించిన వివాదాలు కూడా తగ్గుముఖం పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. లక్షలాది మంది ప్రైవేటు వాహన యజమానులకు ఇది మరింత సౌకర్యవంతమైన, సులభతరమైన ప్రయాణ అనుభూతిని అందిస్తుందని మంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇజ్రాయెల్‌లో తెలంగాణ వ్యక్తి మృతి..

## బాంబుల మోతకు ఆగిన గుండె!

ఉపాధి కోసం సుదూర దేశం వెళ్లిన తెలంగాణ వాసి... ప్రస్తుతం ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అకాల మరణం చెందాడు. జగిత్యాల జిల్లాకు చెందిన రవీందర్ అనే వ్యక్తి ఇజ్రాయెల్‌లో ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆయన కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బతుకుదెరువు కోసం రెండు సంవత్సరాల క్రితం రవీందర్ ఇజ్రాయెల్ వెళ్లాడు.పూర్తి వివరాల్లోకి వెళితే... ప్రస్తుతం ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులతో యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో అక్కడ జరుగుతున్న భీకర బాంబు దాడుల శబ్దాలకు రవీందర్ తీవ్ర ఆందోళనకు గురై గుండెపోటుతో మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. ఇక, ఈ వార్త విన్నప్పటి నుంచి ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కష్టపడి కుటుంబాన్ని పోషించుకోవడానికి వెళ్లిన వ్యక్తి ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం వారిని తీవ్రంగా కలచివేసింది.యుద్ధ పరిస్థితుల కారణంగా ఇజ్రాయెల్‌కు విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో రవీందర్ మృతదేహాన్ని స్వదేశానికి ఎలా తీసుకురావాలనే విషయంపై ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, ప్రభుత్వం చొరవ తీసుకుని తన భర్త మృతదేహాన్ని స్వదేశానికి తెప్పించాలని రవీందర్ భార్య కన్నీటిపర్యంతమవుతూ వేడుకుంటున్నారు. అంతేకాకుండా తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కూడా ఆమె ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. విదేశాల్లో ఉన్న తమ వారి భద్రత గురించి తోటి వలస కార్మికుల కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం స్పందించి రవీందర్ కుటుంబానికి అండగా నిలవాలని పలువురు కోరుతున్నారు.

# ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది

- మొదటి పేజీ తరువాయి

కొడాలి నాని ఏం పాపం చేశాడని కేసు పెట్టారని నిలదీశారు. ఏంపాపం చేశాడని.. మా పార్టీ నేత తలశిల రఘురాంపై 3 కేసులు పెట్టి వేధిస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏం పాపం చేసిందని.. కృష్ణవేణిని మహిళ అని కూడా చూడకుండా వేధించారు. ఏం పాపం చేశాడని.. ఇంటూరి రవిపై కేసులు పెట్టి వేధించాంటూ ధ్వజమెత్తారు. బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో పోలీసుల వేధింపుల తాళలేక ఆత్మహత్య చేసుకున్న వైయస్ఆర్‌సీపీ కార్యకర్త, గ్రామ ఉప సర్పంచ్ నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని వైయస్ జగన్ పరామర్శించి, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు.

**వైయస్ జగన్ ఏమన్నారంటే..**

వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే నిదర్శనం
ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం అన్నది పూర్తిగా పక్కకు పోయి.. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతున్న నిదర్శనం.. ఈ రోజు నా పక్కనే ఉన్న వెంకటేశ్వర్లు అన్న. వెంకటేశ్వర్లు కొడుకు నాగమల్లేశ్వరరావు ఈ గ్రామానికి ఉప సర్పంచ్. ఈరోజు ఎలాంటి దారుణమైన పరిస్థితుల్లో ఈరోజు అన్న ఇక్కడ నిల్చొని ఉన్నాడు? ఎలాంటి దారుణమైన పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయనడానికి నిదర్శనం ఈరోజు ఈ కార్యక్రమం.సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల అనే గ్రామం.. కోర్లకుంట వెంకటేశ్వర్లు అన్న ఈ గ్రామంలో మా పార్టీకి సంబంధించిన నాయకుడు. తన కొడుకు నాగమల్లేశ్వరరావు ఈ గ్రామానికి ఉప సర్పంచ్. పోలింగ్ మొట్ట మొదటి రోజు నుంచి రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో తెలుగుదేశం పార్టీ ఏ రకంగా ప్రవర్తించింది అన్నదానికి నిదర్శనం ఈరోజు ఈ గ్రామంలో కనిపిస్తుంది.

**అనుకూలమైన అధికారులకు పోస్టింగు**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూటమి నేతలు తమకు అనుకూలమైన అధికారులందరికీ పోస్టింగులు ఇప్పించుకున్నారు. ఇక్కడున్న పోలింగ్ సమయంలో ఐజీ, ఎస్పీలు, సీఐలు అందరూ కూడా తెలుగుదేశం పార్టీని, కూటమిని గెలిపించడం కోసం ఎలాంటి అన్యాయాలు చేశారన్న సంగతి ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరికీ కూడా తెలుసు. ఆవాళ్టి నుంచి పరిస్థితి గమనిస్తే 2024 జూన్ 4వ తేదీన అంటే కౌంటింగ్ రోజునే అల్లర్లు చేస్తాడు అని చెప్పి తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేసి వాళ్ల తప్పుడు ఆరోపణల నేపథ్యంలో పోలీసులు.. నాగమల్లేశ్వరరావును స్టేషన్ కు తీసుకుని పోయారు.

**టీడీపీకి ఫలితాలు అనుకులంగా వచ్చిన మరుక్షణమే**

నాగమల్లేశ్వరరావను స్టేషన్లో ఉంచారు. ఫలితాలు టీడీపీకి అనుకూలంగా వచ్చిన మరుక్షణమే నాగమల్లేశ్వరరావును సెల్ లో వేశారు. టీడీపీకి అనుకూలంగా ఫలితాలు రావడం మొదలయ్యాక ఈ గ్రామంలో నాగమల్లేశ్వరరావు ఇంటిపై అంటే వెంకటేశ్వర్లు అన్న ఇంటిపై తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు రాళ్లు విసిరారు. నాగమల్లేశ్వరరావును స్టేషన్లో ఉంచి, ఊర్లోకి వెళ్లడానికి వీల్లేదని, ఊరు విడిచిపెట్టి పోవాలని, లేకపోతే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని సాక్షాత్తూ సీఐ రాజేషే చెప్పాడు. రౌడీ షీట్ ఓపెన్ చేయడమే కాదు.. కాల్చి చంపుతామని కూడా సాక్షాత్తూ సీఐ రాజేష్ అనే వ్యక్తి బెదిరించడం కూడా జరిగింది. ఆశ్చర్యం ఏమిటంటే జూన్ 4వ తేదీన కౌంటింగ్ మొదలైతే.. జూన్ 5వ తారీఖు రాత్రి దాకా నాగమల్లేశ్వరరావును స్టేషన్లోనే ఉంచుకున్నారు. అవమానించారు. బెదిరించారు. ఆయన మీద చెయ్యకూడని నేరాలన్నీ కూడా చేశారు. 5వ తేదీ రాత్రి తనను విడిచిపెట్టారు. నాగమల్లేశ్వరరావు గుంటూరులో ఉన్న తన సోదరుడి ఇంటికి వెళ్లాడు. ఈ సీఐ, ఈ పోలీసులు వీళ్లు బెదిరించిన తీరు, అవమానించిన తీరు.. నాగమల్లేశ్వరరావు గుంటూరులో ఉన్న తన సోదరుడి ఇంటికి వెళ్లి వాళ్ల నాన్నకు ఫోన్ చేశాడు. పోలీసులు ఏరకంగా అవమానించారు, ఏరకంగా బెదిరించారు, ఏ రకంగా కొట్టారు.. ఇటువంటి విషయాలన్నీ వాళ్ల నాన్నకు చివరి సారిగా ఫోన్లో చెప్పి ఆత్మహత్య చేసుకునే కార్యక్రమానికి తాను వెళ్లిపోయాడు. వెంటనే తన కొడుకు నాగమల్లేశ్వరరావును కాపాడుకునేందుకు వెంకటేశ్వర్లు అన్న హుటాహుటిన గుంటూరుకు వెళ్లి కొడుకును హాస్పిటల్లో చేర్పించాడు. ఆ ట్రీట్మెంట్ జరుగుతుండగా జూన్ 9న నాగమల్లేశ్వరరావు ప్రాణాలు విడిచాడు.

**బాధ్యులెవరు బాబూ?**

నాగమల్లేశ్వరరావుకు భార్య, ఒక కూతురు ఉంది. ఆ కూతురు కూడా చిన్న పాప. ఇప్పుడు ఆ భార్యకు, కూతురుకు ఏం సమాధానం చెబుతారు చంద్రబాబూ అని అడుగుతున్నా. మీ పాలనలో దగ్గరుండి కేవలం మీ పార్టీకి అనుకూలంగా లేరు అన్న ఒకే ఒక్క కారణంతో కుల ప్రస్తావన తీసుకొచ్చి అవమానించి, బెదిరించి, తిట్టి, కొట్టి ఒక మనిషి చావుకు కారణం అయ్యారు. ఏడాది అయిపోయింది. ఈ మొత్తం కుటుంబం ఇవాళ్టికి కూడా శోకంలోనే ఉంది. దీనికి బాధ్యులెవరు? . వీరి ఇంటిపై రాళ్లు విసిరి, దాడి చేసిన వారి మీద ఎంత మందిని అరెస్టు చేశారు? ఎంత మంది మీద కేసులు పెట్టారు? ఎంత మందికి శిక్ష విధించారు అని అడుగుతున్నా. కనీసం ఇంతగా వేధించి చంపిన ఆ సీఐ మీద ఎలాంటి యాక్షన్ తీసుకున్నారు అని చంద్రబాబును గట్టిగా నిలదీస్తూ ప్రశ్నిస్తున్నా. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది. ఈ రెడ్ బుక్ రాజ్యాంగంలో చివరికి వెంకటేశ్వర్లు అన్న ప్రైవేటు కంప్లయింట్ ఇచ్చినా కూడా పట్టించుకునే పరిస్థితి ఈ రెడ్ బుక్ రాజ్యాంగంలో ఎక్కడా లేదు.

## చంద్రబాబుకు భయం పుట్టాలి: కార్యకర్తలకు చెవిరెడ్డి వాయిస్ మెసేజ్

ఏపీలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. బెంగళూరు నుంచి శ్రీలంకకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకుని, సిట్ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం నిన్న రాత్రి ఆయన్ను అరెస్టు చేసి విజయవాడకు తరలించారు.ఈ అరెస్టు నేపథ్యంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఒక వాయిస్ మెసేజ్‌ను పంపించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసని, వైసీపీ అధినేత వెంట నడిచే వారిపై కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. "ఎన్ని కేసులు పెట్టినా తట్టుకుని నిలబడతాను. మీ అందరి ఆశీస్సులు నాకు ఉన్నాయి" అని చెప్పారు.
"పార్టీ కార్యక్రమాలు ఇప్పుడు ఊపందుకున్నాయి. వాటిని విజయవంతం చేయాలి. జగన్ అన్నకు మనం ఒక సైన్యంలా నిలబడాలి. ఆయన అడుగుజాడల్లో నడవాలి" అని చెవిరెడ్డి పిలుపునిచ్చారు. "చంద్రబాబు నాయుడు నన్ను జైలుకు పంపుతాడనే ప్రచారం జరుగుతోంది. ఏ సంబంధం లేని నన్ను ఈ కేసులో ఇరికించారు. వారు ఏం చేసినా మనం జగన్ అన్న సైనికులం, గట్టిగా నిలబడతాం. చంద్రబాబుకు భయం పుట్టేలా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలి, పార్టీ కోసం నిత్యం పనిచేయాలి" అని ఆయన కార్యకర్తలను ఉత్తేజపరిచారు. తాను బయటకు వచ్చాక మళ్లీ మాట్లాడతానని, తాను, తన కుటుంబ సభ్యులు జగన్‌కు సైనికులమని, ప్రతి ఒక్కరూ వెనకడుగు వేయకుండా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని చెవిరెడ్డి కోరారు.

## ఇజ్రాయెల్ శిక్ష అనుభవించాల్సిందే..

# ఇరాన్ ఎప్పటికీ లొంగదు

తమ దేశంపై దాడి చేసి ఇజ్రాయెల్ పెను తప్పిదానికి ఒడిగట్టిందని, అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హెచ్చరించారు. ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఆయన వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇరాన్ ఎప్పటికీ లొంగిపోదని ఆయన స్పష్టం చేశారు.గతంలో డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలను గుర్తు చేస్తూ, ఇటువంటి బెదిరింపులకు ఇరాన్ లొంగేది లేదని ఖమేనీ తేల్చి చెప్పారు. ఇరాన్ చరిత్ర తెలిసిన వారికి ఈ విషయం సుస్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. ఒకవేళ అమెరికా సైన్యం ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుంటే, అమెరికా భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఇరాన్ ఎన్నటికీ తలవంచదని ఆయన పునరుద్ఘాటించారు.
ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల్లో అమెరికా జోక్యం చేసుకుంటే, అది పశ్చిమాసియా ప్రాంతంలో విస్తృత యుద్ధానికి దారితీస్తుందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి హెచ్చరించారు. ప్రస్తుత ఘర్షణలపై తొలిసారిగా స్పందించిన ఆయన, తమ దేశంపై జరిగిన దాడులకు ధీటుగా బదులిస్తామని స్పష్టం చేశారు.గతంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమేనీ ఎక్కడ దాక్కున్నాడో తమకు తెలుసని, ఆయన సురక్షితంగానే ఉన్నారని, అయితే ప్రస్తుతానికి ఆయన్ను అంతమొందించాలనే ఉద్దేశం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరించారు.

## కేసీఆర్, జగన్ నా ఫోన్ ట్యాప్ చేయించారు...

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ, "ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా?" అంటూ వైఎస్ జగన్‌ను ఉద్దేశించి తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. గత ప్రభుత్వాల హయాంలో తన ఫోన్‌ను నిరంతరం ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. కేవలం రాజకీయ ప్రత్యర్థి అయినందుకే తన వ్యక్తిగత సంభాషణలను కూడా దొంగచాటుగా విన్నారని, ఇది వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు కూడా విఘాతమని ఆమె పేర్కొన్నారు.
తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ ఫోన్ ట్యాపింగ్ తతంగం నడిచిందని షర్మిల ఆరోపించారు. "ఒక మహిళ అని కూడా చూడకుండా, ఒక రాజకీయ నాయకురాలిగా నా కార్యకలాపాలను అడ్డుకోవడానికి, నా వ్యూహాలను తెలుసుకోవడానికి ఇంత నీచమైన చర్యలకు పాల్పడ్డారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఆమె దుయ్యబట్టారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యంలో ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని అన్నారు. అధికారంలో ఉన్నవారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రత్యర్థులపై నిఘా పెట్టడం, వారి సంభాషణలను రహస్యంగా వినడం వంటివి చట్టవ్యతిరేకమని, నైతికంగా కూడా తప్పని ఆమె స్పష్టం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్రమైన విచారణ జరిపించాలని, ఇందులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆమె హితవు పలికారు. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను, గోప్యతను కాపాడటంలో ప్రభుత్వాలు విఫలమైతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆమె హెచ్చరించారు. గతంలో వైవీ సుబ్బారెడ్డి సైతం ట్యాపింగ్ విషయాన్ని ధ్రువీకరించి, ఓ ఆడియోను తనకు వినిపించారని షర్మిల వెల్లడించారు. తెలంగాణలో తనను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకే కేసీఆర్, జగన్ కలిసి ఈ కుట్ర పన్నారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ఘటనపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు తక్షణం విచారణను వేగవంతం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కేసీఆర్ కోసం జగన్ తనను రాజకీయంగా అణచివేయాలని చూశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. విచారణకు ఎప్పుడు పిలిచినా తాను హాజరవుతానని స్పష్టం చేశారు.

## జీ7 వేదికగా ఏఐ డీప్‌ఫేక్‌లపై ప్రధాని మోదీ ఆందోళన

- మొదటి పేజీ తరువాయి

కంటెంట్‌కు తప్పనిసరిగా వాటర్‌మార్కింగ్ ఉండాలని లేదా అది ఏఐ సృష్టించినదనే స్పష్టమైన ప్రకటన ఉండాలని అభిప్రాయపడ్డారు.సమాజంపై ఏఐ చూపిస్తున్న ప్రభావం గురించి ప్రస్తావిస్తూ, ఈ సాంకేతికతకు సంబంధించిన సమస్యలను తగ్గించడానికి ప్రపంచవ్యాప్తంగా సమగ్రమైన పాలనా వ్యవస్థ అవసరమని ప్రధాని మోదీ సూచించారు. ప్రస్తుత యుగం ఏఐదే అయినప్పటికీ, సాంకేతికతతో కూడిన వ్యవస్థలను సురక్షితంగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన నొక్కిచెప్పారు. డీప్‌ఫేక్ కంటెంట్ వల్ల తలెత్తే ప్రమాదాలను తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటు ధరల్లో, నమ్మకమైన, స్థిరమైన సాంకేతిక వ్యవస్థలను అందించడమే భారత్ ప్రధాన లక్ష్యమని మోదీ స్పష్టం చేశారు. సాంకేతిక

పరిజ్ఞానం ప్రజలకు ప్రయోజనం చేకూర్చినప్పుడే దానికి నిజమైన విలువ ఉంటుందని ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ఏ దేశాన్ని కూడా వెనుకబడనివ్వకూడదని ఆయన అన్నారు. భారత్ తన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజాస్వామ్యబద్ధం చేసిందని, తద్వారా ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా సామాన్య ప్రజలను కూడా శక్తివంతం చేసిందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సమగ్రమైన, సామర్థ్యవంతమైన, బాధ్యతాయుతమైన ఏఐ వ్యవస్థ ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.

## పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనలో ఇద్దరి మృతి

- మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సింగయ్యను ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో ఘటనలో, సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద జగన్ రాక సందర్భంగా ఏర్పడిన జనసందోహం, తోపులాటలో వైసీపీ కార్యకర్త జయవర్ధన్ రెడ్డి (ఆటోమొబైల్ షాపు నిర్వాహకుడు) ఊపిరాడక సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ

- మొదటి పేజీ తరువాయి

దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతి ట్రిపుల్ ఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి తాను ఏపీకి వస్తున్నట్లు తెలిపారు. జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నానని పాశ్వాన్ చెప్పారు.
లోకేశ్‌ను కూడా ఆహ్వానించిన మంత్రి పాశ్వాన్.. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దామన్నారు. అన్నదాతలకు మేలు చేసేందుకు మోదీజీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. 'యువగళం' పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని లోకేశ్... చిరాగ్ పాశ్వాన్ కు అందించారు.

## కాన్వాయ్ ఢీ కొట్టి ఆగకుండా వెళ్లడం దుర్మార్గం, జగన్ స్వార్థ రాజకీయానికి నిండు ప్రాణం బలి

- మొదటి పేజీ తరువాయి

వాహనం ఢీకొని ఓ వృద్ధుడు మరణించడం, గతంలో ఒక కార్యకర్త ఆత్మహత్య చేసుకోవడం వంటి ఘటనలను ప్రస్తావిస్తూ బుధవారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.

**లాల్‌పురం ఘటనపై ఆగ్రహం**

పల్నాడు పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లా ఏటుకూరు సమీపంలోని లాల్‌పురం వద్ద జాతీయ రహదారిపై జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొనడంతో సింగయ్య అనే వృద్ధుడు మృతి చెందడం పట్ల మంత్రి గొట్టిపాటి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఆయన, వైసీపీ నేతల నిర్లక్ష్యం, అహంకారమే సింగయ్య మరణానికి కారణమని ఆరోపించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సింగయ్యను ఆసుపత్రికి తరలించకుండా రోడ్డు పక్కనే వదిలేశారని, కనీస మానవత్వం కూడా చూపలేదని మండిపడ్డారు.
స్థానికులు స్పందించి క్షతగాత్రుడిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా ఫలితం లేకపోయిందని, వైసీపీ నేతలు సకాలంలో స్పందించి ఉంటే సింగయ్య ప్రాణాలతో ఉండేవాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృతికి జగన్మోహన్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

**ఓటు బ్యాంక్ రాజకీయాలపై విమర్శ**

సత్తెనపల్లికి చెందిన నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యకు, ఆయన కుటుంబం అనాథలుగా మారడానికి కూడా జగన్మోహన్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలే కారణమని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. "ఎన్నికల ఫలితాలకు ముందు తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని 'వై నాట్ 175' అంటూ జగన్ నమ్మబలకడం వల్లే వేలాది మంది అమాయక కార్యకర్తలు బెట్టింగ్‌లు కాసి ఆర్థికంగా చితికిపోయారు. అప్పుల బాధ, ఒత్తిడి తట్టుకోలేక నాగమల్లేశ్వరరావు లాంటి ఎందరో ఆత్మహత్యలకు పాల్పడ్డారు" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.చనిపోయిన ఏడాది తర్వాత ఇప్పుడు పరామర్శల పేరుతో జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని గొట్టిపాటి దుయ్యబట్టారు. ఇవి కేవలం సానుభూతి కోసం చేస్తున్న ఓటు బ్యాంకు రాజకీయాలని ఆయన స్పష్టం చేశారు. "అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ దాటని జగన్‌కు ఇప్పుడు ప్రజలు, కార్యకర్తలు, పరామర్శలు గుర్తొచ్చాయా?" అని ఎద్దేవా చేశారు. కార్యకర్తలకు ఏనాడూ కనీస సాయం చేయని జగన్, కేవలం రాజకీయ అవసరాల కోసం వారిని పావులుగా వాడుకుంటున్నారని ఆరోపించారు.గతంలోనూ ఇదే విధంగా పరామర్శలు, "ఒక్క ఛాన్స్ ఇవ్వండి" అంటూ ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని, ప్రజల్ని నిండా ముంచేశారని మంత్రి గుర్తు చేశారు. జగన్ మోసపు మాటలను మరోసారి నమ్మడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా లేరని గొట్టిపాటి తేల్చిచెప్పారు. ఖాళీ అవుతున్న వైసీపీని కాపాడుకోవడానికే జగన్ ఇలాంటి డ్రామాలాడుతున్నారని, ఆయన చేస్తున్నవన్నీ మోసపూరిత పరామర్శలు, వాగ్దానాలేనని, జగన్ పార్టీనే ఒక మోసపూరిత పార్టీ అని మంత్రి తీవ్రంగా విమర్శించారు.

పెన్ పవర్
ప్రకాశం

# మున్సిపల్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారుల తనిఖీ



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 18**

గిద్దలూరు మున్సిపల్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేసి ఆడదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. మరి కొన్ని పత్రాలు సమర్పించవలసి ఉందని సంబంధిత అధికారులను ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడదాం ఆంధ్రలో అవకతవకలకు విచారణకు ఆదేశించింన విషయం తెలిసిందే.

## జగన్ స్వార్థ రాజకీయానికి

# నిండు ప్రాణం బలి

**జగన్ కాన్వాయ్ ఢీ కొట్టి ఆగకుండా వెళ్లడం దుర్మార్గం.**
**పార్టీ మనుగడ కోసమే... మరణించిన ఏడాదికి పరామర్శలు.**
**జగన్ వ్యాఖ్యలు వల్లే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య.**
**సింగయ్య మృతికి జగన్ రెడ్డి బాధ్యత వహించాల్సిందే.**
**ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్.**



**బల్లికురవ పెన్ పవర్, జూన్ 18**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వార్థ రాజకీయానికి నిండు ప్రాణం బలయ్యిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పల్నాడు పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లా ఏటుకూరు సమీపంలోని లాల్ పురం జాతీయ రహదారిపై జగన్ కాన్వాయ్ లోని వాహనం ఢీకొని సింగయ్య అనే వృద్ధుడు మరణించారు. దీనిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి గొట్టిపాటి రవి బుధవారం ప్రకటన విడుదల చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వైసీపీ నేతల నిర్లక్ష్యం, అహంకారం కారణంగానే సింగయ్య దుర్మరణం పాలయ్యారన్నారు. కాన్వాయ్ ఢీ కొట్టిన ప్రమాదంలో సింగయ్యకు తీవ్ర గాయాలైనా సరే వైసీపీ నేతలెవరూ ఆస్పత్రికి కూడా తీసుకెళ్లకుండా రోడ్డు పక్కనే వదిలేశారని ఆక్షేపించారు. కనీస మానవత్వం మరచిన వైసీపీ నేతలు గాయాలపాలైన వ్యక్తి వృద్ధుడనే కనికరం కూడా లేకుండా వైసీపీ శ్రేణులు ప్రవర్తించిన తీరు వారి అహంకారానికి నిదర్శనమని స్పష్టం చేశారు. వైసీపీ అధినేత జగన్ తో పాటు ఆ పార్టీ నేతలు కూడా మానవత్వం లేకుండా దుర్మార్గంగా ప్రవర్తించారని తెలిపారు. స్థానికులు స్పందించి క్షతగాత్రుడ్ని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించినా ఫలితం లేకుండా పోయిందని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు సకాలంలో స్పందించి ఉంటే సింగయ్య ప్రాణాలతో ఉండేవాడని ఆయన పేర్కొన్నారు. సింగయ్య మృతికి జగన్మోహన్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని గొట్టిపాటి డిమాండ్ చేశారు.

**ఓటు బ్యాంకు రాజకీయాలు సానుభూతి కోసమే..**

సత్తెనపల్లికి చెందిన నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకోవడానికి, అతని కుటుంబ సభ్యులు అనాథలుగా మారడానికి నాడు జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలే ముఖ్య కారణమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. ఎన్నికల ఫలితాలకు ముందు తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని వై నాట్ 175 అంటూ జగన్ మోహన్ రెడ్డి నమ్మ బలకడం కారణంగానే వేలాది మంది అమాయక కార్యకర్తలు, బెట్టింగ్ లు కాసి నిండా మునిగిపోయారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. అటువంటి వారిలో అప్పుల బాధ, ఒత్తిళ్లు తట్టుకోలేని నాగమల్లేశ్వరరావు లాంటి వారు ఎందరో ఆత్మహత్యలకు పాల్పడి... అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన ఏడాది తరువాత పరామర్శల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చూస్తున్నారని మంత్రి గొట్టిపాటి దుయ్యబట్టారు. సానుభూతి కోసం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ దాటని జగన్మోహన్ రెడ్డికి ఇప్పుడు ప్రజలు, కార్యకర్తలు, పరామర్శలు గుర్తొచ్చాయని ఎద్దేవా చేశారు. కార్యకర్తలకు ఏనాడూ కనీస సహాయం చేయని జగన్మోహన్ రెడ్డి అనుకోలేదని మంత్రి పేర్కొన్నారు, కేవలం రాజకీయ అవసరాల కోసం కార్యకర్తలను పావులుగా వాడుకుంటున్నారని తెలిపారు. గతంలోనూ ఇదే విధంగా పరామర్శలు, ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ ప్రజలను నమ్మించి , అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాన్ని, ప్రజల్ని నిండా ముంచేశారని గుర్తు చేశారు. జగన్ మోసపు మాటలకు మరోసారి మోసపోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా లేరని గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ఖాళీ అవుతున్న వైసీపీని కాపాడుకోవడానికి డ్రామాలాడుతున్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నవన్నీ మోసపూరిత పరామర్శలు, మోసపూరిత వాగ్ధానాలేనని జగన్ పార్టీనే ఒక మోసపూరిత పార్టీ అని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో లాభసాటి వ్యవసాయం

**- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 18**

సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను వినియోగించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చు కోవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె చెప్పారు. రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రకాశం భవనంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్ ప్రణాళికలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పారు. వ్యవసాయ, దాని అనుబంధ రంగాలను మన జిల్లా అభివృద్ధికి ప్రధాన చోదక శక్తిగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యముగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వ్యవసాయంలో వస్తున్న నూతన ధోరణులను రైతులు గమనిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను వినియోగించడం ద్వారా మెరుగైన దిగుబడి సాధించి సాగును లాభసాటిగా మార్చుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తిగతంగా రైతులకు ఉపయోగపడేలా రాయితీపై యంత్ర పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. 2024 - 25 సంవత్సరంలో జిల్లాలో 1257 మంది రైతులకు రూ.6.05 కోట్ల విలువైన యంత్ర పరికరాలను అందించినట్లు చెప్పారు. ఇందులో రూ.2.75 కోట్లను రాయితీగా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతుల అవసరాలను తెలుసుకొని వారికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. సాగుకు అవసరమైన ఎరువులు, రసాయనాల సరఫరాలో కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా అర్హులైన రైతులకు డ్రోన్లు, స్ప్రేయర్లు, సాదా మరియు ఎదగొర్రులను, కలుపుతీత పరికరాలను కలెక్టర్ పంపిణీ చేశారు. వీటిని వినియోగించడం ద్వారా తమకు కలిగే ప్రయోజనాలను రైతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, సాంకేతిక సిబ్బంది, పనిముట్ల పంపిణీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గంజాయి అమ్మే

# ముఠా అరెస్టు

**- ఐదు కేజీల గంజాయి స్వాధీనం**
**-సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పి**
**-1టౌన్ సి ఐ వై నాగరాజు**




**ఒంగోలు క్రైమ్ - పెన్ పవర్ జూన్ 18**

గంజాయి తీసుకొచ్చి దానిని అక్రమంగా అమ్మి లాభపడే ఉద్దేశంతో ఉన్న ముఠాను అరెస్ట్ చేసినట్లు ఒంగోలు ఒకటవ పట్టణ సిఐ వై నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు సిఐ బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. మంగళవారం సాయంత్రం కుక్కల గోవర్ధన్ రెడ్డి, రాజేష్ నాయక్, షేక్ ముజీర్ మహేశ్వర్ మురుడి ఈ నలుగురు సభ్యుల ముఠా స్థానిక సీతారాంపురంలోని రామాలయం కొండ ప్రాంతంలో ఐదు కేజీల గంజాయిని తీసుకొచ్చి పంచుకునే క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి వారిని పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఒంగోలు డి.ఎస్.పి శ్రీనివాసరావు సూచనల మేరకు దాడి చేసినట్లు సిఐ తెలిపారు. విధి నిర్వహణలో గంజాయి అమ్ముతున్న వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం పరుచుకోవడంలో ఒంగోలు వన్ టౌన్ సీఐ వై. నాగరాజు, ఎస్సైలు సుబ్రహ్మణ్యం, సాంబశివరావు, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# అన్నదాతకు అండగా ప్రభుత్వం

## - బర్లీ పొగాకు కొనుగోలు.. పున ప్రారంభం

- నేడు పర్చూరుకు మంత్రి అచ్చెన్న
- కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించనున్న మంత్రి
- గ్రేడ్ వన్ 12 వేలు, గ్రేడ్ 2 రకం 6 వేలు
- చివరి ఆకు కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటాం
- దేశ చరిత్రలో చారిత్రాత్మక నిర్ణయం
- సీఎం చంద్రబాబు, అచ్చెన్న కు కృతజ్ఞతలు
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 18**

నల్లబర్లీ పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా తొలిసారి ప్రభుత్వం కీలక , చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రైతులపై ప్రేమ ఆప్యాయత ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలపై స్పందించారని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ఒక కీలక నిర్ణయాన్ని తీసుకొని మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పర్చూరు మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రంలో పొగాకును పున ప్రారంభిస్తారని వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయంతో అన్నదాతల్లో ఆనందం వెల్లి విరుస్తుందన్నారు.

**అధినేతను ఒప్పించి...అన్నదాతలకు ఆప్తుడు...**

రైతులు పడుతున్న ఇబ్బందుని గమనించిన ఎమ్మెల్యే ఏలూరి గత నెల రోజులుగా కష్టాలను ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి విన్నవించారు. రైతులను ఆదుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబును ఒప్పించి దాతలకు సాంబన్న అన్నగా నిలిచాడని రైతులు కొనియాడుతున్నారు. అన్నదాతల ఆప్తుడిగా రైతులకు అనునిత్యం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అండగా నిలుస్తున్నారని కీర్తిస్తున్నారు. నల్లబర్లీ రైతుల సమస్యలపై ఎమ్మెల్యే ఏలూరి అహర్నిశలు శ్రమించిన తీరు పై రైతులు ఏనాడు మరువలేమంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీ రావు లకు సమస్య తీవ్రతను వివరించి రైతుల కుటుంబాల్లో ఎనలేని ఆనందాన్ని నింపారంటున్నారు. ఎమ్మెల్యే ఏలూరి అభ్యర్థన మేరకు గుంటూరులో మంత్రి అచ్చెన్న అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీ రావు క్షేత్రస్థాయిలో పొగాకు నిల్వలను పరిశీలించారు. తర్వాత కొనుగోలు సమస్యపై ప్రత్యేక మోనిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశారు. రైతు కష్టాలను కంపెనీల తీరును ఎమ్మెల్యే ఏలూరి నేరుగా ప్రభుత్వానికి విన్నవించారు. స్పందించిన ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో పాటు విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్లు పంటలను పరిశీలించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి అందించిన నివేదికకు సీఎం చంద్రబాబు స్పందించారు. మార్క్ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం ప్రభుత్వం సిద్ధం చేసింది.

**ప్రభుత్వం కీలక నిర్ణయం...**

బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం 300 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది.ప్రతి రైతు చివరాకు పంట వరకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రేడ్ వన్ 12000, గ్రేడ్ 2 రకం 6000 చొప్పున కొనుగోలు చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది.

**రైతుల్లో ఆనందం... సీఎంకు ధన్యవాదాలు...**

తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న పొగాకు రైతులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడంతో రైతుల్లో ఆనందం వెల్లి విరిసింది. పర్చూరులో రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి అచ్చెన్న కు ఘనస్వాగతం పలికేందుకు రైతులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. పర్చూరులోని వై జంక్షన్ నుంచి మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు రైతులు విస్తృత ఏర్పాటు చేస్తున్నారు.

# ఉప రాష్ట్రపతితో లోకేష్, మాగుంట భేటీ





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 18**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ ను బుధవారం ఢిల్లీ లోని ఆయన కార్యాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులపై లోకేష్ ను ఉప రాష్ట్రపతి అడిగి తెలుసుకున్నారు. ఉప రాష్ట్రపతి ని కలిసిన వారిలో ఇతర పార్లమెంట్ సభ్యులు ఉన్నారు.

# మద్రిపూడిలో యువకుడి దారుణ హత్య



**పొదిలి, పెన్ పవర్, జూన్ 18**

మండల కేంద్రమైన మద్రిపూడి గ్రామం లో ఒక యువకుడు దారుణంగా హత్యకు గురైన సంఘటన వెలుగులోకి చూసింది మద్రిపూడి గ్రామంలోని విద్యాశాఖ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న కొల్ల రాజశేఖర్ హత్యకు గురయ్యారు మద్రిపూడి గ్రామ శివారులోని కొండ ప్రాంతంలో రాజశేఖర్ మృతదేహం బుధవారం నాడు పోలీసులు కనుగొన్నారు రాజశేఖర్ మర్మాంగాలను కోసి దారుణంగా గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు ఈ సంఘటనపై మద్రిపూడి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు రాజశేఖర్ హత్యకు గల కారణాలను దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# పర్యాటక కేంద్రంగా దేవరంపాడు

**-భూములను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్**





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 18**

ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ బుధవారం గుండాయపాలెం,దేవంపాడు గ్రామాలలో పర్యటించారు. సర్వే నెంబర్ 449/ ఏ లోని ప్రభుత్వ భూములలో పర్యాటక కేంద్రం ఏర్పాటుకు, అదేవిధంగా బంకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు స్థల పరిశీలన చేశారు. ప్రభుత్వ భూముల్లో ప్రభుత్వం చేపట్టనున్న పర్యాటక కేంద్రం, బంకింగ్ హమ్ కెనాల్ పైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు రూరల్ తహసిల్దార్, రెవెన్యూ, సర్వే శాఖల సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పొదిలిలో కంకణాల రమేష్ మృతదేహాన్ని సందర్శించిన పలువురు నాయకులు









**పొదిలి, పెన్ పవర్, జూన్ 18**

స్థానిక నిర్మ మహేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కంకణాల రమేష్ మృతికి పలువురు నాయకులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు రమేష్ గుండెకు సంబంధించిన వ్యాధితో మరణించగా, ఆయన అంత్యక్రియలు బుధవారం నాడు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు రమేష్ పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు రమేష్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, అన్నా రాంబాబు, బిజెపి యువ నాయకులు ముప్పల పార్థసారథి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ బైలడుగు బాలయ్య**





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 18**

గిద్దలూరు మండలంలో గడికోట , ఉయ్యాలవాడ గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, బైలడుగు బాలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని పొలం పిలుస్తుంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేస్తూ రైతులు సకాలంలో వ్యవసాయ , అనుబంధ శాఖల అధికారుల సూచనలను పాటిస్తూ ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వై విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయంలో రైతులు అధిక దిగుబడుల కొరకు విచక్షణారహితంగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతిని సూక్ష్మ పోషకాల లభ్యత క్షీణించి భూములు పాల చౌడు, కారు చౌడు నెలలుగా మారుతున్నాయని. భూమి ఆరోగ్య పరిరక్షణకు రైతులు రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులు,వానపాముల ఎరువులు, పశువులు ఎరువులు వంటి ఎరువులు వాడి సమగ్ర పోషక యాజమాన్యాన్ని చేపడితేనే అధిక దిగులు వస్తాయని, సాంప్రదాయ సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు తగ్గినందువలన సేంద్రియ కొరతను తీర్చే పచ్చి ఆకు రొట్టెపైర్లు అయిన జిలుగులు, జనుములు, పిలిపిసర్లు పెంచి భర్తీ చేయవచ్చునని, " పచ్చి రొట్టె పైర్ల సాగు ఆవశ్యకత"ను రైతులకు తెలియజేశారు. గ్రామ సభ అనంతరం కౌలు రైతులకు కౌలు కార్డులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పీ ఏసీ ఎస్ , సంజీవరావుపేట చైర్మన్ ఎమ్. రామసుబ్బయ్య, నాయకులు చంద్రశేఖర్, రంగస్వామి, వెంకటయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి ఈశ్వర్ రెడ్డి,గ్రామ వ్యవసాయ, పట్టు పరిశ్రమ సహాయకులు రాణా ప్రతాప్ నాయక్, సురేఖ, వెటర్నరీ అసిస్టెంట్ , రైతులు పాల్గొన్నారు.

# రైతులకు 50 శాతం రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా

**వ్యవసాయ విస్తరణాధికారి పి శ్రీనివాసులు**





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 18**

వ్యవసాయ శాఖ నందు రైతులకు 50 శాతం రాయితీపైన పచ్చి రొట్ట విత్తనాలైనటువంటి జనుము,జీలుగ, పిల్లిపెసర విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు వ్యవసాయ విస్తరణాధికారి పి. శ్రీనివాసులు తెలిపారు. ఈరోజు చంద్రశేఖరపురం మండలంలోని రామాపురం మరియు పెదగోగులపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో భూసారా పరీక్షల వలన ఉపయోగల గురించి, కౌలు రైతు కార్డుల వలన ప్రయోజనాల గురించి,పచ్చి రొట్ట విత్తనాలు సాగు చేయడం వలన ఉపయోగాలను గురించి రైతులకు అవగాహన కల్పించారు ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు వేసి పూతకు వచ్చిన వెంటనే భూమిలో కలియ దున్నిట్లయితే నేలలో సేంద్రియ కర్బన శాతం పెరగడంతో పాటు మొక్కలకు ఉపయోగపడే అనేక రకాల సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది జీవ రసాయనిక చర్యలు మెరుగుపడడం జరుగుతుందని తెలిపారు దీనివలన నేల గుల్లగా మారి నీటిని నిల్వ చేసుకునేటటువంటి సామర్థ్యం పెరిగి, నేల సారవంతం అవడంతో పాటు నేల యొక్క ఉత్పాదక శక్తి పెరుగుతుందని తెలియజేశారు,నేలలో అందుబాటులో లేనటువంటి చాలా రకాల పోషకాలు అందుబాటులోకి వస్తావని తెలిపారు ఎరువులు వేసినప్పుడు నేలలోని సూక్ష్మజీవుల చర్యల వలన పోషకాలు లభ్యత పెరుగుతుందని,చౌడు ఉన్నటువంటి పొలాలలో జీలుగు విత్తనాలు వేసుకున్నట్లయితే చౌడు విరుగుతుందని, పచ్చిరొట్ట ఎరువుల సాగులో పాటించవలసినటువంటి మెలకువలు తొలకరి జల్లుల కురవగానే పచ్చి రొట్టె పైర్లు ను సాగు చేయాలి. జనుము, జీలుగా, పిల్లి పెసర , పెసర, అలసంద వంటి పైర్లను 50%పూత,మొగ్గ దశ వరకు పెంచి భూమిలో కలియదున్నాలి. జీలుగ, జనుము తక్కువ సమయంలో ఎక్కువ రొట్ట పెడతాయి పచ్చి రొట్టె ఎరువులు లెగ్యూమ్ జాతికి చెందినవి అందువలన ఇవి వేర్ల బుడి పెళల్లో నత్రజని ని భూమిలో స్థిరీకరిస్తాయి ఇవి పూత దశకు రావడానికి 40 నుండి 50 రోజులు పడుతుందని,పచ్చి రొట్ట పైర్లు చల్లుకునేటప్పుడు అధిక మోతాదు విత్తనం ఉపయోగిస్తే మొక్కలు తక్కువ ఎత్తు పెరిగి, మెత్తగా ఉండి త్వరగా కుల్లడానికి అనువుగా ఉంటాయి పచ్చి రొట్టె ఎరువులు సాగు చేసేటప్పుడు నేలలో కలియ దున్నిన తర్వాత ప్రధాన పంట వేయడానికి మధ్య తగిన సమయం ఉండాలి పచ్చి రొట్టెను కలియ దున్నడం వలన భూమిలో సేంద్రీయ పదార్థం పెరిగి సారవంతమై దిగుబడులు అధికంగా ఉంటాయని తెలిపారు జీలుగులు ఎకరాకు 10 నుండి 12 వేసుకోని పూతకు వచ్చిన వెంటనే కలియ దుండినట్లయితే పది టన్నుల వరకు వచ్చి రొట్ట లభిస్తుందని తెలియజేశారు జనములు కూడా అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చునని వివరించారు జనములు 10 కేజీల ప్యాకెట్టు పూర్తి ధర రూపాయలు 1090/- సబ్సిడీ - 545/- రైతు కట్టవలసిన ధర 545/- రూపాయలు జిలుగులు 10 కేజీల ప్యాకెట్ పూర్తి ధర 1230/- రూపాయలు సబ్సిడీ రూ. 615/- రైతు కట్టవలసిన ధర రూ. 615/- పిల్లి పెసర 8 కేజీల ప్యాకెట్ ధర పూర్తి ఖరీదు 1440/- రూ. సబ్సిడీ 720/- రైతు కట్టవలసిన ధర 720/- రూపాయలు కావలసినటువంటి రైతులు రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్లి డి క్రిష్ యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. వెంకటరెడ్డి మరియు ఏపీ సియన్ఎఫ్ మండల ఇంచార్జి షేక్ ఖాసీం, ఐసిఆర్పి కె. రాజశేఖర్ మరియు ఆయా గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు.

# బ్రెయిలీ పుస్తకాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 18**

ప్రకాశం.. బాపట్ల జిల్లాల లోని 1 వ తరగతి నుండి 10 వ తరగతి చదువుతున్న అంధలకు వారి యొక్క విద్యా సంస్థలు,స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు బ్రెయిలీ పాఠ్య పుస్తకములును అభ్యర్ధన మేరకు పంపిణీ చేయడం జరుగుతుందని విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు సి. హెచ్. సువార్త ఒక ప్రకటనలో తెలిపారు. కావున అవసరమైన విద్యా సంస్థల ప్రధాన ఉపాధ్యాయులు, నిర్వాహకులు ఆన్ లైన్ వెబ్ సైట్ ధరఖాస్తు చేసుకుని సదరు నకళ్ళు ప్రకాశం భవనం ఒంగోలు లోని, జిల్లా దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం లో సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యాలయ ఫోన్ నెం. 08592-281310, సంప్రదించాలని కోరారు.

# మహిళా సాధికారికతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి**



**పొదిలి, పెన్ పవర్, జూన్ 18**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారికతకు అధిక ప్రాధాన్యతనిస్తుందని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి చెప్పారు బుధవారం నాడు స్థానిక విశ్వనాథపురం లోని కాలేజీ రోడ్డులో గల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో సమాజంలో జీవనం సాగించడం ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు మహిళలకు కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని కమిషనర్ నారాయణరెడ్డి అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ శిక్షకురాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

**వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు**




**కొనకలమిట్ల పెన్ పవర్ జూన్ 18**

కొనకనమిట్ల మండలంలోని గొట్లగట్టు మరియు చినమనగుండం రైతు సేవా కేంద్రాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కే.ప్రకాష్ రావు రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యతపై వివరించారు.ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి సంవత్సరం 60 మట్టి నమూనాలు సేకరించి ఒంగోలుకు పంపిస్తున్నామని, వాటి ఆధారంగా వచ్చే నివేదికలను ఫలితంగా రైతులు సాయిల్ హెల్త్ కార్డులు పొందుతున్నారని తెలిపారు.అందులో సూచించిన పరిమాణాల్లోనే ఎరువుల వాడకం చేస్తే ఎరువుల వ్యయాలు తగ్గి లాభాలు పెరుగుతాయని ఆయన రైతులకు వివరించారు.అదేవిధంగా కౌలు రైతులు తప్పకుండా కౌలు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కౌలు కార్డు ఉన్న రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు వర్తిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సుబ్బయ్య,వీఏఏలు రవికాంత్,భాష తదితర అధికారులు, గ్రామీణ రైతులు పాల్గొన్నారు. రైతులకు సాంకేతిక పాఠాలు అందిస్తూ, వ్యవసాయ శాఖ అవగాహన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

# యోగా ఆసనాలను ప్రతి కుటుంబానికి కుటుంబ సభ్యుడికి అలవాటు కావాలి

**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 18**

ప్రజాపిత బ్రహ్మ కుమారి ఈశ్వరియ విశ్వ విద్యాలయం గిద్దలూరు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్రపై వ్యాసరచన పోటీలులో నిర్వహించడం జరిగింది ఈపోటీలో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం నాడు బహుమతుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ బహుమతుల పంపిణీ కార్యక్రమమునకు ముఖ్యఅతిధిగా నంద్యాల శాఖ సంచాలకులు సావిత్రి హాజరై విజేతలైన విద్యార్థులకు బహు మతులు అందచేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ మన జీవన విధానంలో యోగాను భాగస్వామ్యం చేయటం వల్ల మెరుగైన జీవన ప్రమాణాలను పెంపొందిస్తుందని యోగ సాధనకు వయసుతోజ సంబంధం లేదని యోగా సాధన వలన చక్కటి శరీరాకృతి సృజనాత్మకమైన ఆలోచనలు కలిగి అనారోగ్య పరిస్థితులను దరిచేరనివ్వదని పేర్కొన్నారు. యోగ సాధన ప్రతి కుటుంబానికి కుటుంబ సభ్యుడికి అలవాటుగా మారాలన్నారు.

**యోగ పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలు**

మొదటి విజేత ఎస్.ప్రేమ్ స్వరూప్
సూర్య విద్యానికేతన్ స్కూల్ణ




రెండవ విజేత బి. సునయన
విశ్వ భారతి స్కూల్ణ
మూడవ విజేత మధు పల్లవి
సూర్య విద్యానికేతన్ స్కూల్ణ



ఈ కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర్య విశ్వవిద్యాలయం గిద్దలూరు శాఖ ప్రతినిధి బి కె.. స్రవంతి యోగా శిక్షకులు డాక్టర్ కృష్ణయ్య విశ్రాంతఉపాధ్యాయులు బి.రామిరెడ్డి , యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఫరూఖ్ సభ్యులు డి. నరేంద్ర రెడ్డి కె.శ్రీనివాసులు, సాయి కృష్ణ పాల్గొన్నారు.

# గలిజేరుగుల్ల ప్రభుత్వ వైద్యాధికారిగా చైతన్య దీపక్



**బెస్తవారిపేట,పెన్ పవర్ జూన్ 18:**

బెస్తవారిపేట మండలం గలిజేరు గుల్ల ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారిగా చైతన్య దీపక్ ను నియమించారు. గతంలో ఇక్కడ డిప్యూటేషన్ పై పని చేస్తున్న డాక్టర్ రమేష్ కంభం మండలం తురిమెళ్ళ ప్రభుత్వ వైద్యశాలకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కొమరోలు ప్రభుత్వ వైద్యశాల పనిచేస్తున్న చైతన్య దీపక్ గలిజేరుగుల్ల వైద్యాధికారిగా గురువారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక్కడ పనిచేస్తున్న మరో వైద్యురాలు లక్ష్మి నెల్లూరు జిల్లాకు బదిలీ అయినట్టు సమాచారం. ఆమె స్థానంలో ఎవరు నియమించేది బుధవారం అర్ధరాత్రికి తెలియనుంది. అలాగే మోక్షగుండం వైద్యశాలలో పనిచేస్తున్న వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి కొమరోలు మండలం రాజుపాలెం ప్రభుత్వ వైద్యశాలకు కు బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న రజిత భాను మోక్షగుండం ప్రభుత్వ వైద్యశాలకు బదిలీ అయ్యారు.

# యోగ సాంగ్.. స్కిట్ కాంపిటీషన్ విజేతలకు అవార్డు ప్రదానం




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 18**

యోగ సాంగ్ కాంపిటీషన్ లో గెలుపొందిన శీలం శ్రీనివాస రావు కు, యోగ స్కిట్ కాంపిటీషన్ లో గెలుపొందిన పూర్ణచంద్ర రావు బృందానికి బుధవారం విజయవాడలో జరిగిన అవార్డు ఫంక్షన్ నందు రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ల చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.

# మున్సిపల్ కార్యాలయంలో విజిలెన్స్ తనికీలు





**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 18**

గిద్దలూరు మున్సిపల్ కార్యాలయాన్ని విజిలెన్స్ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో గత ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేసిందని రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. మరికొన్ని డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉందని సంబంధిత అధికారులను విజిలెన్స్ అధికారులు కోరారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. విజిలెన్స్ అధికారులకు ఇప్పటికే సంబంధిత కొన్ని డాక్యుమెంట్లు ఇవ్వడం జరిగిందని కమిషనర్ రమణబాబు తెలిపారు.

# రైతులు తమ పొలాలకు భూసార పరీక్షలు చేయించుకోవాలి

## వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీక్



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 18**

మండలంలోని పూసలపాడు మరియు వందుట్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ భూసార పరీక్ష వలన ఉపయోగాలు గురించి వివరించడం జరిగింది. రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకుని ఖర్చులు తగ్గించుకోవాలని తెలియజేశారు.అన్నదాత సుఖీభవ పథకం గురించి మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఆర్టిజిఎస్ ద్వారా డేటా సేకరించి ఈ కేవైసీ పూర్తి చేయడం జరిగిందని కావున రైతులు ఈ కేవైసీ చేయలేదని కంగారు పడవద్దని తెలియజేసినారు. రైతులు వారి యొక్క రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి అన్నదాత సుఖీభవ ఈ కేవైసీ పూర్తయినది లేనిది తనిఖీ చేసుకోవచ్చని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్, పూసలపాడు గ్రామ సర్పంచి, రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# రైతులు సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

## మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూన్ 18**

రైతులు సస్యరక్షణ పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు బుధవారం నాడు మండలంలోని కుంచేపల్లి, దాసళ్ళ పల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి పంటల పట్ల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వివరించారు అలాగే కౌలు రైతులు తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రాలు తీసుకోవాలని సూచించారు పంట సాగు హక్కు పత్రాలు పొందడం వల్ల కవులు రైతులు తమ పంటలకు ఎటువంటి నష్టం జరిగినా ప్రభుత్వపరంగా నష్టపరిహారం, ఇన్సూరెన్స్ తో పాటు తమ పంటలను మద్దతు ధరకు విక్రయించుకునేందుకు సబ్సిడీ ద్వారా విత్తనాలు పొందేందుకు వీలు కలుగుతుందన్నారు జిల్లా వనరుల కేంద్రానికి చెందిన వ్యవసాయాధికారి శైలజ రాణి మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ కింద రైతులు కూరగాయలు సాగు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జి గురుబ్రహ్మం, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

## ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 1**

గిద్దలూరు మున్సిపల్ కార్యాలయం దగ్గర ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఇంజనీరింగ్ కార్మికుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలో భాగంగా గిద్దలూరు మున్సిపాలిటీలలో పనిచేస్తున్న మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు, పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, తల్లికి వందనం పథకం ఆదాయంతో పరిమితి పెట్టకుండా మున్సిపల్ కార్మికులకు అందరికీ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం నాయకులు పి మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆదాయంతో సంబంధం లేకుండా చిరు ఉద్యోగులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ఆదాయం పరిమితి పెట్టడం చిరు ఉద్యోగులను మోసం చేయడమేనని అన్నారు. సగటు కుటుంబం ప్రస్తుతం ధరలకు అనుగుణంగా బ్రతకాలి అంటే కనీసం 25 వేల రూపాయలు ప్రతి కుటుంబానికి కుటుంబా ఖర్చులు అవుతున్నాయని అన్నారు. తల్లికి వందనం పథకంలో 12000, 10000 గ్రామాలు పట్టణాలు ప్రాంతాలలో ఆదాయం వచ్చే వారికే వర్తిస్తుందని చెప్పడంతో వివిధ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులకు తల్లికి వందనం లాంటి పథకాలు వర్తించటం లేదని అన్నారు. చిరు ఉద్యోగస్తులు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి ఆవులయ్య మున్సిపల్ వర్కర్స్ ఇంజనీరింగ్ నాయకులు కె పుల్లయ్య బి రంగస్వామి ఎస్ కె అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్






**పొదిలి, పెన్ పవర్, జూన్ 18**

విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి చెప్పారు బుధవారం నాడు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో 20 25 సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హై స్కూల్ పూర్వ విద్యార్థులు నగదు బహుమతులను ప్రకటించారు ఆయా నగదు బహుమతులను ఎంఈఓ శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు అలాగే తమ తల్లిదండ్రులు పెట్టుకున్న, ఆశలు, ఆశయాలను విద్యార్థులు సఫలం చేయాలని ఆయన సూచించారు ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడే ఉత్తమ పౌరులుగా విద్యార్థులు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరిమున్ బీబీ, ఉపాధ్యాయులు బివి రెడ్డి, స్కూల్ కమిటీ సభ్యులు ముల్లా రబ్బాని, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వ్యవసాయ సూచనలు పాటించండి



**పెన్ పవర్, కంభం జూన్ 18:**

రైతులు వ్యవసాయ సూచనలు పాటించాలని వ్యవసాయ శాఖ అధికారి షేక్ మొహమ్మద్ కోరారు బుధవారం కంభం సందర్శించారు . పొలం పిలుస్తోంది కార్యక్రమంలో లక్ష్మీకోట, సూరేపల్లి రైతులకు అవగాహన కల్పించారు. పత్తి పొలాలను సందర్శించారు. మొక్కజొన్న పంటల పరిస్థితిని పరిశీలించిన భూసారాన్ని మెరుగుపరిచే విధంగా రైతులు పచ్చి రొట్ట పంటలు ఎరువుల పంటలు సాగుచేయాలని సూచించారు. పచ్చి రొట్ట పైరు విత్తన మినికిట్స్ పంపిణీ చేశారు. ఇవి భూమిలో జీవసారాన్ని పెంచి తదుపరి పంటలకు మేలు చేస్తాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో రైతులు తమ అనుభవాలు పంచుకుంటూ వివిధ సాంకేతిక పద్ధతులపై సందేహాలను వ్యక్తం చేశారు. అధిక దిగుబడి, ఆరోగ్యకరమైన భూమి మరియు మురుగుదల నివారణ కోసం పచ్చి రొట్ట పంటల అవసరాన్ని అధికారుల బృందం స్పష్టంగా తెలియజేసింది. రైతులపై అవగాహన పెంచే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మరియు వి ఏ ఏలు పాల్గొన్నారు.



## నేడు భైరవకోన దేవస్థాన ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమం

### దేవస్థాన కార్యనిర్వహణాధికారి వంశీకృష్ణారెడ్డి

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 18**

చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన భైరవకోనలో భైరవేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనలతో నేడు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వంశీకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ శారీరిక మానసిక శ్రేయస్సు సాధించేందుకు యోగా ఎంతగానో సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొని ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

## మండల తహాశీల్దారుగా షేక్ మహమ్మద్ హుస్సేన్ బాధ్యతలు స్వీకరణ



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 18**

చంద్రశేఖరపురం మండల నూతన తహాశీల్దారుగా షేక్ మహమ్మద్ హుస్సేన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడ తహాశీల్దారుగా పనిచేస్తున్న మంజునాథరెడ్డి యర్రగొండపాలెం బదిలీ అయ్యారు ఆయన స్థానంలో నెల్లూరు నుంచి వచ్చిన షేక్ మహమ్మద్ హుస్సేన్ బాధ్యతలు చేపట్టారు బాధ్యతలు చేపట్టిన హుస్సేన్ ను విఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పలువురు కలిసి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## నూతన తహాశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్‌ను సన్మానించిన షేక్ రజ్జాబ్ బాషా



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 18**

చంద్రశేఖరపురం మండల నూతన తహాశీల్దారుగా షేక్ మహమ్మద్ హుస్సేన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల తహాశీల్దార్ కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా, కోవిలంపాడు గ్రామ మాజీ టిడిపి అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, ఖలీల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## అముదాలవలస పరవేక్షకులుగా కందుల





**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూన్ 17**

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లపై శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస నియోజకవర్గానికి పర్యవేక్షకులుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో మున్సిపల్ కార్యాలయంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. జన సమీకరణ తదితర బాధ్యతలను ఆయనకు ప్రభుత్వం కేటాయించింది. దీంతో స్థానిక పార్టీ క్యాడర్ తో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# కష్టాలు కడలిలో బ్రతుకు బండి లాగుతున్న పుల్లయ్య కు సహాయం అందించిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్

### దుర్భర జీవితం అనుభవిస్తున్న బల కొమరోలు మండలం తాటి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన చీపి పుల్లయ్య అనే వృద్ధుడు.

### పుల్లయ్య దీన పరిస్థితి తెలుసుకున్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు లొక్కు శరత్ బాబు.





**కొమరోలు పెన్ పవర్ జూన్ 18**

కొమరోలు మండలం తాతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చీపి పుల్లయ్య అనే వయోవృద్ధుడు ఉండటానికి ఇల్లు లేక, తినటానికి తిండి లభించక, నా అన్న వాళ్ళు ఎవరూ లేక ఒంటరిగా తీవ్ర దుర్భర జీవితం గడుపుతున్నారని తెలుసుకున్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు బుధవారం 6,000 రూపాయలు విలువ చేసే నిత్యవసర వస్తువులను అందించడంతోపాటు తాత్కాలిక ఆశ్రయం కల్పించి ఆదుకున్న సంఘటన ఇది. కొమరోలు మండలం తాతిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన పుల్లయ్య అనే వృద్ధుడు నివసించడానికి కనీసం ఇల్లు కూడా లేక, తెలిసిన వారి చెందిన శిథిలావస్థలో ఉన్న ఇంటిలో ఒంటరిగా నివసిస్తున్నాడు. పుల్లయ్యకు చూపు మందగించడంతోపాటు వినికిడి లోపం కూడా ఏర్పడింది. దీనితో పుల్లయ్య తినటానికి తిండి లేక, నివసించడానికి ఇల్లు లేక గ్రామస్తులు అప్పుడప్పుడు అందిస్తున్న సహకారంతో జీవనం సాగిస్తూ దుర్భర జీవితం అనుభవిస్తున్నాడు. పుల్లయ్య దీనస్థితిని తెలుసుకున్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు పుల్లయ్యను ఆదుకునేందుకు దాతల సహకారం కోరాడు. ఆ మేరకు దాతల సహకారంతో 6,000 రూపాయలు విలువ చేసే నిత్యవసర వస్తువులను కొనుగోలు చేసి శరత్ బాబు బుధవారం దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులతో కలిసి తాతిరెడ్డి పల్లె గ్రామానికి వెళ్లి నిత్యవసర వస్తువులను పుల్లయ్యకు అందజేశారు. అంతేకాక పుల్లయ్య నివసించడానికి తాత్కాలిక ఆశ్రయం ఏర్పాటు చేశారు. దీనితో పుల్లయ్య తో పాటు ఆ గ్రామస్తులు దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శరత్ బాబుకు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు కారు మంచి చిన్న పీరయ్య, చెన్నయ్య ,చిన్నబాబు , సుమన్ ఛానల్ రిపోర్టర్ భాష, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర అభివృద్ధి పథకాల కరపత్రాలను పంపిణీ బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 18**

భారతీయ జనతా పార్టీ కేంద్రం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలన 11 సం రాలు పూర్తి అయిన సందర్భంగా జాతీయ పార్టీ,రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పురంధేశ్వరి,జిల్లా అధ్యక్షులు శ్రీ సెగ్గము శ్రీనివాస రావు ఆదేశాల మేరకు గిద్దలూరు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో కేంద్ర. ప్రభుత్వము తీసుకున్న ప్రజా అభివృద్ధి పథకాల కు సంబంధించిన కర పత్రాల ద్వారా కొప్పు వారి బజార్ లో ఇంటి ఇంటి కి పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజలకు పలు విషయాలను బిజెపి నాయకులు వివరించారు. ప్రధానంగా కేంద్రం ఎంతో కాలంగా పరిష్కారానికి కానీ అయోధ్య కు రామాలయ నిర్మాణం చేసి దేశ ప్రజల మన్ననలు పొందడం, త్రిబుల్ తలాక్ రద్దు చేసి ముస్లిం మహిళల మన్ననలు పొందడం,370 ఆర్టికల్ రద్దుచేసి జమ్మూ కాశ్మీరు కు రాష్ట్ర హోదా కల్పించడం, జల జీవన్ పథకము ద్వారా దేశ ప్రజలకు ప్రతి ఇంటికి మంచి నీరు యువ్వడం,కరోనా సమయము లో దేశ ప్రజలకు ఉచిత రేషన్ పంపిణీ,ప్రతి పౌరుడు స్వంత ఇంటిని కల్పించి కేంద్రం తన వాటా గా 150000 ఇస్తుంది అని,ఆయుష్ మాన్ భారత్ ద్వారా దేశ్ ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తుందని,జనరిక్ ఔషధ కేంద్రాల ద్వారా పెద ప్రజలకు తక్కువ ధరకు మెడిసిన్ అందిస్తుందని . ప్రజలకు కర పత్రాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు,జిల్లా ఎస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటేశ్వర్లు,పట్టణ నాయకులు మునగ నూరి రామకృష్ణ,పట్టణ ,బీజేపీ నాయకులు పీరయ్య పాల్గొన్నారు.

## ఎపియుడబ్ల్యూజే రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

### - రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు ప్రచారం

### - మార్కాపురం, కనిగిరి, వై పాలెం, పొదిలిలో విస్తృత పర్యటన

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 18**



ఈ నెల 24,25,26 వ తేదిలలో ఒంగోలు నగరంలో జరుగు ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్లూజే) 36 వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు జర్నలిస్ట్ లోకానికి పిలుపునిచ్చారు. యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఐవి సుబ్బారావు బుదవారం మార్కాపురం,కనిగిరి, వై పాలెం, పొదిలి ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన యూనియన్ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తున్న యూనియన్ తమదేనని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆక్రిడిటేషన్, నివాస స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ ఇప్పటికే పలు మార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర మహాసభల్లో మొదటి రోజు సోషల్ మీడియా విశ్వసనీయత అనే అంశంపై సెమినార్ జరగనుందని, ఈ కార్యక్రమానికి ఐజేయు అధ్యక్షులు, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఏపి ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ లతో పాటు పలువురు మేధావి వర్గం హాజరు కానున్నారని తెలిపారు. అదే రోజు సాయంత్రం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఉంటుందని అన్నారు. 25 వ తేది ఉదయం 10 గంటలకు మహాసభ ప్రారంభం కానుందని, పలువురు రాష్ట్ర మంత్రులు, సమాచార శాఖ కమిషనర్, జిల్లాల్లోని ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. ఈ మహాసభలకు ఐజేయు నాయకత్వం, రాష్ట్రంలోని అన్ని జిల్లాల యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు, రాష్ట్ర, జాతీయ కౌన్సిల్ సభ్యులతో పాటు తమిళ నాడు, తెలంగాణ, కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన యూనియన్ అగ్ర నాయకులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్ కర్తవ్యాలను నిర్దేశించుకునేందుకు జరుగుతున్న ఈ మహాసభల్లో జిల్లాలోని జర్నలిస్ట్ మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అలుగుల సురేష్, ఆయా ప్రాంతాల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తులకు జరిమానా జైల్ శిక్ష విధించిన కోర్టు




**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 18**

గిద్దలూరు మండల పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన ముగ్గురికి గిద్దలూరు కోర్టు ఒక్కొక్కరికి రూ10 వేలు జరిమానాలతో పాటు ఒక్కరోజు జైలు శిక్ష విధించింది. అలానే కంభం పట్టణానికి చెందిన ఓ వ్యక్తి మద్యం తాగి వాహనం నడపగా అతనికి కోర్టు రూ. 10 వేలు జరిమానా రెండు రోజులపాటు జైలు శిక్ష విధించింది. బుధవారం న్యాయమూర్తి కె. భరత్ చంద్ర తీర్పు ఇచ్చారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 18**

స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, మోడల్ ప్రైమరీ, ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పాఠశాలల విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల హాజరు, యోగ దినోత్సవం ఏర్పాట్లు, మధ్యాహ్న భోజన పర్యవేక్షణ, డ్రాప్ అవుట్స్ చేర్పింపు, తల్లికి వందనం వివిధ కీలక అంశాలపై చర్చ జరిగింది ఈ సందర్భంగా ఎంఈఓ లు రాజాల కొండారెడ్డి,జె. ప్రసాద్ రావు మాట్లాడుతూ 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులతో మాట్లాడి చేర్పించాలని అలాగే గ్రామాల్లో సర్వేలు నిర్వహించి చదువు మానేసిన పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలకు చేర్పించాలని, ఈ మేరకు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ అడ్మిషన్ డ్రైవ్ చేపట్టి విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకానికి సంబంధించి అనరత జాబితాను పరిశీలించి వారిలో అరత కలిగిన వారిని గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు తెలపాలని సూచించారు మండలంలోని అన్ని పాఠశాలల పరిధిలో ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యోగాంధ్ర కార్యక్రమానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి పాఠశాలల పరిధిలోని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనేటట్లు అవగాహన కల్పించి యోగా కార్యక్రమంను నిర్వహించాలని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం అందజేసిన సన్న బియ్యం పంపిణీ అవుతుందో లేదో పర్యవేక్షణ చేపట్టాలని, అన్ని పాఠశాలలో నిత్యం బియ్యం నిల్వలు, వంట ప్రక్రియ, వంట గదిలో శుభ్రతపై ప్రత్యేకంగా గమనించాల్సిన అవసరం ఉందని సూచించారు విద్యార్థులకు శుభ్రమైన ఆరోగ్యకరమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారితో పాటు నలుగురు సిబ్బంది బదిలీ

### డాక్టర్ చైతన్య దీపక్‌ను బేస్తవారిపేట మండలం గలిజరగుళ్ల పి హెచ్ సి కి బదిలీ






**కొమరోలు పెన్ పవర్ జూన్ 18**

కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ చల్లగాలి చైతన్య దీపక్ ను బేస్తవారిపేట మండలం గలిజేరగుళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు .డాక్టర్ చైతన్య దీపక్ గత 5 సంవత్సరాలుగా కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తూ రోగులకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి గుర్తింపు పొందారు. డాక్టర్ చైతన్య దీపక్ తో పాటు కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న నలుగురు సిబ్బందికి కూడా బదిలీ ఉత్తర్వులు వచ్చాయి. ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న కెజీయా నుగిద్దలూరు మండలం కిష్టం శెట్టిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేశారు. ఎంఎన్ఓ గా పనిచేస్తున్న భాషను కొమరోలు మండలం రాజుపాలెం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అటెండర్ గా పనిచేస్తున్న శ్రీనివాసులను అర్ధ వీడు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేశారు. అలాగే యు డి సి గా పని చేస్తున్న మనోజ్ చంద్రను ఒంగోలుకు బదిలీ చేశారు. కాగా బదిలీ అయిన సిబ్బంది స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదని తెలిసింది .అయితే డాక్టర్ దీపక్ స్థానంలో అల్లూరి కోనసీమ జిల్లాలోని గోపాలపురంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న సాయి లేఖను కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేస్తారని తెలిసింది. గతంలో ఆమె కొమరోలు మండలంలో 104 లో వైద్యాధికారిగా పని చేశారని తెలిసింది. సాధన బదిలీలలో భాగంగా కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉద్యోగుల స్థానంలో కొత్తవారిని నియమించి రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కొమరోలు మండల ప్రజలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## భూమి సారవంత మయ్యేందుకు పచ్చిరొట్ట పైరులు సాగు చేయాలి-వాణిశ్రీ





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూన్ 18**

భూములు సారవంతం అయ్యేందుకు ప్రతి ఒక్క రైతు పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయాలని డి పి టి ఐ వాణిశ్రీ అన్నారు. భట్టిప్రోలు మండలంలోని భట్టిప్రోలు,రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీపీటీఐ వాణిశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని రైతు సేవా కేంద్రంలో ఆమె మాట్లాడుతూ,పంట వేసే మందు పచ్చిరొట్ట పైరులు సాగు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుతోను ప్రకృతి వ్యవసాయం చేయటం ద్వారా ఎరువులు, పురుగుమందులు వాడకుండా పంట పండించడం వలన ఆరోగ్యపరంగా మంచిగా ఉంటుందని తెలియజేసారు.అలాగే జక్క రకం పచ్చిరొట్ట పైరు లేకుండా పీఎండీయస్ కిట్స్ అందుబాటులో ఉన్నాయిని,వీటిలో 9 నుంచి 20 రకాల విత్తనాలు ఉంటాయని వీటి వలన భూమిలోని సూక్ష్మ పోషకాలు అలాగే మెక్కలకు లభ్యమయే రీతిలో పోషకాలు అందిస్తాయని అదేవిధం గా భూసారం పెరుగుతోందని తెలియజేసారు. యకరాకు 20-25 కేజీ లు వేయవలసినదిగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవో కారంకి.లక్ష్మీప్రసన్న, టి.అఖిల,వి ఏ ఏ అబ్బూరి మైత్రేయి,రైతులు కొణతం. రాంబాబు,డొక్కు ప్రసాదు,కందుల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాటక రంగానికి వన్నె తెచ్చిన నాగినేని



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూన్ 18**

నాటక రంగంలో సంగీతం, సాహిత్యం, నాట్యం, నటన, రచన దర్శకత్వం వంటి అన్ని విభాగాలలో తిరుగులేని విధంగా అత్యంత ప్రభావశీలమైన స్ఫూర్తిదాయకమైన బాధ్యతలు నిర్వహించిన ప్రత్యేక హార్మోనిస్తు నాగినేని నరసింహారావు నాటక రంగానికి వన్నెతెచ్చిన ముద్దుబిడ్డగా జిల్లా నాటక రంగ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయారని పలువురు నాటక ప్రముఖులు, కవులు సాహితీవేత్తలు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం శ్రీ నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సీవీఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో స్వర్గీయ నాగినేని నరసింహారావు 17వ వర్ధంతి సభ జరిగినది. సంస్థ అధ్యక్షులు మిడసల మల్లికార్జున రావు సంచాలకత్వంలో జరిగిన ఈ సభ కార్యక్రమానికి అసోసియేషన్ కార్యదర్శి కనమాల రాఘవులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ తన ప్రతిభ పాటవాలతో నాటక రంగ బలోపేతానికి నాగినేని నరసింహారావు తన శాయశక్తులా కృషి చేశారన్నారు. విశ్రాంత జిల్లా అటవీ శాఖ అధికారి గుంటూరు సత్యనారాయణ ఆదినారాయణ మాట్లాడుతూ 50 ఏళ్ల పాటు పౌరాణిక నాటక రంగానికి సుదీర్ఘ సేవలను అందించి తనలాంటి ఎందరో కళాకారులను తీర్చిదిద్దిన నరసింహారావు సేవలు చిరస్మరణీయ మన్నారు. విశ్రాంత ఆదాయపు పన్ను అధికారి మెడబలిని సాంబశివరావు మాట్లాడుతూ నవరసాలను అలవోకగా పోషించే నాగినేని వంటి వ్యక్తులు అరుదుగా జన్మిస్తారని, ఆయన పేరుతో అసోసియేషన్ ఏర్పాటు చేసి నాటక రంగ అభివృద్ధికి పాటుపడుతున్న సంస్థ కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాహిత్య సంస్థల ప్రతినిధులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, ఓరుగంటి ప్రసాద్, మిట్నసల శాంతారావు, దేవరశెట్టి సింగయ్య, ఐనంపూడి నరసింహారావు, కొప్పోలు వెంకటేశ్వర్లు,తానికొండ చెన్నయ్య, దామవరపు మునలయ్య, నలమల్లి పాండురంగనాథం,చోడా రమణయ్య, కొత్తిమీర ప్రేమ్ కుమార్, పాలేటి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## పూసలపాడు ప్రభుత్వ వైద్య అధికారులుగా లక్ష్మీ దివ్య -షేక్ అక్తర్ రసూల్

**బెస్తవారిపేట, పెన్ పవర్ జూన్ 18:**

బెస్తవారిపేట మండలంలోని పూసలపాడు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు బుధవారం జరిగిన సాధారణ బదిలీలలో ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. ఈ వైద్యశాలకు అర్ధవీడు మండలం యాచవరం ప్రభుత్వ వైద్యశాల విధులు నిర్వహిస్తున్న డాక్టర్ లక్ష్మీ దివ్యను జిల్లా వైద్యాధికారులు పూసలపాడుకు బదిలీ చేశారు. అలాగే కంభం మండలం తురిమెళ్ళ ప్రభుత్వ వైద్యశాల పనిచేస్తున్న డాక్టర్ షేక్ అక్తర్ రసూల్ ను పూసలపాడు వైద్యశాలకు బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ రాహుల్ ను పుల్లలచెరువు మండలం అన్న సముద్రం ప్రభుత్వ వైద్యశాలకు బదిలీ చేసినట్లు సమాచారం.

# తీగలేరుతోనే మండలం సస్యశ్యామలం

### రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్

### పోస్ట్ కార్డు ఉద్యమంలో పాల్గొన్న రైతు సంఘం నాయకులు



**పుల్లలు చెరువు పెన్ పవర్ జూన్ 18**

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుతోనే పశ్చిమ ప్రాంతానికి సాగు నీరు అందుతుందని, ప్రభుత్వం తీగలేరు కాలువకు నిధులు మంజూరు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. బుధవారం పుల్లలు చెరువు మండలంలోని చాపలమడుగు గ్రామంలోని తీరలేరు కాలువ కోసం పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కెవివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా మెట్ట ప్రాంతంలో చాలా దయనీయమైన పరిస్థితుల్లో రైతాంగం వ్యవసాయం చేస్తున్నారన్నారు. కనీసం పశువులకు కూడా సాగునీరు సక్రమంగా అందే పరిస్థితి లేదన్నారు. పది పదిహేను సంవత్సరాల నుండి పెంచినటువంటి బత్తాయి నెమ్మ తదితర ఉద్యాన పంటలు ఎప్పుడు మాడిపోతాయో తెలియనటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. వందలాదిమంది ఈ ప్రాంత ప్రజలు వలసలు నిత్య కృత్యంగా మారాయి. ఈ ప్రాంతంలో గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు పూల సుబ్బయ్య గారి నేతృత్వాన కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసిందన్నారు. ఈ ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం నుంచి నీరు వస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. కరువు బారిన పడిన ప్రజలను ఆదుకునే మార్గం వెలుగొండ ప్రాజెక్టు ఒక్కటేనని ఆనాడు అసెంబ్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్కాపురం పర్యటనలో వెలుగొండ ప్రాజెక్టు శంకుస్థాపన చేసింది నేనే, ఈ ప్రాజెక్టును కూడా నేనే పూర్తి చేస్తానని చెప్పారు. ఎప్పటికీ పూర్తి చేస్తారో సమాధానం లేదు. ఈ ప్రాంతం కరువు సీమగా మారిపోయింది అన్నారు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం ప్రజలను మభ్యపెడుతున్నారే తప్ప అభివృద్ధి చేయడం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రాజెక్టు ఒక అడుగు కూడా ముందుకు వెళ్లలేదని అన్నారు. ఎర్రనపాలెం మండలం వీరాయిపాలెం దగ్గర నిలిచిపోయిన తీగలేరు కాలువను ప్రారంభించి పొలలచెరువు మండలం వరకు పొడిగించాలని అన్నారు. వ్యవసాయం చేయాలంటే మన ప్రాంతంలో ప్రతిరోజు జనసేన గండంగా మారిందని అన్నారు. నిమ్మ, బత్తాయి వగైరా పంటలు పూర్తిగా ఎండిపోయాయి అన్నారు. భూగర్భ జలాలు పడిపోయి వేయి అడుగులేసిన నీళ్లు పడటం లేదన్నారు. పంటను వదులుకోలేక ఒక్కొక్క రైతు మూడు నుంచి ఐదు బోర్లు వేసిన నీళ్లు పడటం లేదు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీగ తీగలేరు ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో సర్వే నిర్వహించారని, ఇప్పుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. యర్రగొండపాలెం ఇంచార్జి ఎరీక్షన్ బాబు తీగలపై సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. తీగలేరు కాలువ వస్తే ఈ ప్రాంతంలో రైతులతో పాటు తాగునీరు సమస్యకు పరిష్కార మార్గం ఉంటుందన్నారు. పులచెరువు మండలంలోని అన్ని చెరువులకు అనుసంధానం చేయాలని అన్నారు. కరువు కాటకాల నుండి విముక్తి చెందే విధంగా పాలకులు పనిచేయాలని అన్నారు. పోస్ట్ కార్డుల ఉద్యమంలో రైతులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో మద్దతు పలుకుతున్నారని అన్నారు. తీగలేరు కాలువకు 2017లో సర్వే పూర్తి అయినా ఇంతవరకు పనులు ప్రారంభించలేదన్నారు. యర్రగొండపాలెం మండలంలోని వీరాయిపాలెం దగ్గర కాలువ ఆగిపోయిందన్నారు. రాజకీయాలకు, పార్టీలకతీతంగా వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు సాధన సమితి ఆధ్వర్యంలో తీగలేరు సాధించే వరకు అన్ని ప్రజలను కలుపుకొని ఉద్యమాలు ఉదృతం చేస్తామని చెప్పారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ కార్డులను వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు గోపవరపు వెంకట గురునాథం, కొర్లగుంట జానకి రఘు, టి సి హెచ్ చెన్నయ్య, దేవుండ్ల శ్రీనివాస్, బాణాల రామయ్య, కుందూరు కోటిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, మన్నె సాంబశివరావు, పారా వెంకటనారాయణ, ప్రజానాట్యమండి గాయకులు గుంటూరు శ్రీనివాసరావు చారి చింతలచెరువు రాములు జి వెంకటేశ్వర్లు, చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, సంపతి చిన్న ఓబయ్య, దూదేకుల మస్తాన్ , సంపత్ పెద్ద ఓబయ్య బసవయ్య , నారాయణ రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో ఆర్థిక భరోసా, ఎమ్మెల్యే నసీర్..



**పెన్ పవర్, గుంటూరు, జూన్.18**

కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొందని, సంక్షేమం, అభివృద్ధి రెండు జోడు గుర్రాల్లా పరుగులు తీస్తున్నాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మంగళవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఇద్దరికీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ తో ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.2.50 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు బాధితులకు అందించామని వెల్లడించారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసిన వెంటనే మంజూరుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో తల్లికి వందనం నిధులు జమైన తల్లిదండ్రుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందని చెప్పారు. ఇకపై తమ బిడ్డల చదువులకు ఎలాంటి ఢోకా లేదనే భరోసా ప్రతి ఒక్కరిలో కనిపిస్తోందని తెలిపారు. కేవలం ఏడాది కాలంలోనే రాష్ట్రంలో ప్రగతికి ముందడుగు పడిందని, ఇది సీఎం చంద్రబాబు నాయుడు వంటి విజనరీ లీడర్ తోనే సాధ్యమని చెప్పారు. గత ప్రభుత్వంలో కనీసం సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు కూడా కేటాయించలేని స్థితిలో అధ్వాన పరిపాలన సాగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## పంచాయతీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరణ

**వేటపాలెం, పెన్ పవర్, జూన్ 18**

వేటపాలెం పంచాయతీ కార్యదర్శి గా బలిగా సురేంద్రబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో రామన్నపేట పంచాయతీ సెక్రటరీగా పని చేశారు. సురేంద్రబాబు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజలు గ్రామంలో శానిటేషన్, మంచినీరు పరంగా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని సురేంద్రబాబు తెలియజేశారు. స్వచ్ఛ గ్రామానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



# ఓగూరులో పొలం పిలుస్తుంది





**కందుకూరు పెన్ పవర్, జూన్ 18**

మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రహీం సమక్షంలో ఓగూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పి. అనసూయ సహయ వ్యవసాయ సంచాలకులు పాల్గొని 5 మంది రైతులు కలిసి ఒక గ్రూప్ గా ఏర్పడి, 80 శాతం రాయితీ పై డ్రోన్ పొందవచ్చని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయాధికారి షేక్. అబ్దుల్ రహీం మాట్లాడుతూ, అన్నదాత సుఖీభవ పి యం కిసాన్ ఈ కెవైసీ ఎక్కడైనా చేయించుకోవచ్చునని తెలిపారు. రైతులు వ్యవసాయ పనిముట్లు కావలసిన వారు సమీప రైతు సేవ కేంద్రాలను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ శరత్, రైతులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర సమీక్ష సమావేశాల్లో పాల్గొంటున్న ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, జూన్ 18**

విశాఖలో జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై బుధవారం శృంగవరపుకోట నియోజకవర్గం లోని లక్కవరపుకోట మండలంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితతో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో శృంగారపు కోట శాసనసభ్యులు కోళ్ల లలిత కుమారి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కల్చరల్ వైకాపా అధికార ప్రతినిధిగా వల్లూరి కోటేశ్వరావు

**కందుకూరు పెన్ పవర్, జూన్ 18**

రాష్ట్ర కల్చరల్ వైకాపా అధికార ప్రతినిధిగా డాక్టర్ వల్లూరి కోటేశ్వరరావు ను నియమించారు. వైయస్సార్ పార్టీపార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ గతంలో బీసీ సెల్ కార్యదర్శిగా పని చేశారు. బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మా మీద నమ్మకం మీద పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధు మధుసూదన్ యాదవ్ కి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.



# ఇంటర్ ఆన్సర్ షీట్స్ టాంపరింగ్ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ చేయాలి

### శ్రీ వివేక జూనియర్ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### జంబ్లింగ్ పరీక్షా విధానాన్నే ప్రశ్నార్థకం చేసిన ట్యాంపరింగ్ వ్యవహారం

### డిమాండ్ చేసిన శ్రీ గాయత్రీ విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ

**కందుకూరు పెన్ పవర్, జూన్ 18:**

కందుకూరులో ఇంటర్ ఆన్సర్ షీట్స్ టాంపరింగ్ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని శ్రీ గాయత్రి కాలేజ్ యాజమాన్యం డిమాండ్ చేసింది. బుధవారం కళాశాల ఆవరణలో శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ డైరెక్టర్ భరద్వాజ్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. తమ కళాశాల కు చెందిన మెరిట్ విద్యార్థులను దెబ్బతీసేందుకు శ్రీ వివేక జూనియర్ కళాశాల యాజమాన్యం దుర్మార్గమైన కుటిల యత్నాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు చరిత్రలో కని విని ఎరుగని స్కామ్ కు శ్రీ వివేక జూనియర్ కళాశాల మేనేజ్మెంట్ తెగబడిందని ఆరోపించారు. గత మార్చి నెలలో శ్రీ వివేక కళాశాల సెంటర్లో జరిగిన ఇంటర్ పరీక్షల్లో గాయత్రీ కళాశాల విద్యార్థులు అవినాష్ బాబు, సాయి తేజస్విని ల ఆన్సర్ షీట్స్ ను టాంపర్ చేశారని.. దానిని ధృవీకరించుకున్న ఇంటర్ బోర్డు సెక్రటరీ నష్టపోయిన మార్కులను కలిపి విద్యార్థులకు న్యాయం చేశారని కొనియాడారు. టాంపరింగ్ కు పాల్పడిన కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్రస్థాయి అధికారులతో విచారణ జరిపారని అన్నారు. ఆ విచారణలో నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయని అన్నారు. బోర్డు అనుమతి లేని ఓ షెడ్డులో బాధిత విద్యార్థులు పరీక్షలు రాసిన సంగతి బయటపడిందని అన్నారు. ఈ ట్యాంపరింగ్ వ్యవహారానికి సంబంధించి కీలకమైన ఆధారం కూడా బయటపడిందని అన్నారు. శ్రీ వివేక కాలేజ్ ఎగ్జామినేషన్ సెంటర్లో కీలకమైన



అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్ గా ఆ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు విధి నిర్వహణ చేయాల్సి ఉండగా కాలేజీ మేనేజ్మెంట్ దుర్బుద్ధితో షాహుల్ హమీద్ అనే ఓ ప్రైవేట్ వ్యక్తిని అబ్బూరి వెంకటేశ్వర్లు స్థానంలో నియమించిందని అన్నారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ గుర్తింపు కూడా లేని ఒక ప్రైవేట్ వ్యక్తిని నిబంధనలకు విరుద్ధంగా అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్ గా ఎలా నియమిస్తారని రామకృష్ణ నిలదీశారు. ట్యాంపరింగ్ కి సంబంధించిన అసలైన కుట్ర ఇక్కడే జరిగిందని స్పష్టం చేశారు. అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్ గా తాను పనిచేసినట్లు షాహుల్ హమీద్ విచారణ అధికారి ముందు అంగీకరించి స్టేట్మెంట్ కూడా ఇచ్చారని తెలిపారు. ఈ వ్యవహారంతో శ్రీ వివేక కాలేజ్ మేనేజ్మెంట్ కుట్ర కోణం బట్టబయలైందని అన్నారు. రాష్ట్రస్థాయి అధికారిణి విచారణ జరిపి రెండు వారాలు గడిచినప్పటికీ అక్రమాలకు తెగబడ్డ శ్రీ వివేక కాలేజ్ మేనేజ్మెంట్ పై కఠినమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని రామకృష్ణ ప్రశ్నించారు. విద్యార్థుల ఆన్సర్ షీట్స్ ట్యాంపరింగ్ జరిగిందని నిర్ధారణకు వచ్చిన ఇంటర్ బోర్డ్ సెక్రటరీ అప్పుడే క్రిమినల్ కేసులు నమోదు చేయమని ఆదేశించారని.. అయితే ఇంతవరకు క్రిమినల్ కేసు ఎందుకు నమోదు కాలేదని నిలదీశారు. జరిగిన ట్యాంపరింగ్ వ్యవహారం ఇంటర్ బోర్డు నిర్వహించే జంబ్లింగ్ పరీక్షా విధానాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమాలు జరిగినప్పుడు అధికారులు కఠినమైన చర్యలు తీసుకోకపోతే విద్యా వ్యవస్థకి తీరని కళంకం ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా బోర్డు ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి శ్రీ వివేక కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మొత్తం వ్యవహారంపై నిగ్గు తేల్చేందుకు విజిలెన్స్ విచారణ చేపట్టాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ట్యాంపరింగ్ వ్యవహారాన్ని బట్టబయలు చేసిన మీడియా పై శ్రీ వివేక కాలేజ్ మేనేజ్మెంట్ విమర్శలు చేయడంపై రామకృష్ణ మండిపడ్డారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు అన్యాయం జరిగితే ఆ అక్రమాలను వెలుగులోకి తేవడం మీడియా హక్కు అని అన్నారు. దేశంలో జరిగిన అనేక కుంభకోణాలు పత్రికల కథనాల ద్వారానే వెలుగులోకి వచ్చాయని గుర్తు చేశారు. గతంలో మహారాష్ట్రలో జరిగిన సిమెంట్ కుంభకోణంలో అప్పటి ముఖ్యమంత్రి అంతులే రాజీనామా చేయాల్సి వచ్చింది అప్పటి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం వల్లనే అన్నారు బోఫోర్స్ కుంభకోణాన్ని కూడా వెలుగులోకి తెచ్చింది ప్రముఖ ఆంగ్ల దినపత్రిక హిందూ అని గుర్తు చేశారు. సమాజంలో జరిగే అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తెచ్చే సామాజిక బాధ్యత పత్రికలపై ఉందని దానిని ప్రశ్నించడానికి శ్రీ వివేక కాలేజ్ మేనేజ్మెంట్ కి ఏమి హక్కు ఉందని మండిపడ్డారు.

# రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యాధికారిగా కడప వేణుగోపాల్ రెడ్డి నియామకం

### రాజుపాలెం పిహెచ్సిలో వైద్యాధికారిణిగా పనిచేస్తున్న రజత్ బానును మోక్షగుండం పీహెచ్సీకి బదిలీ.

### మోక్షగుండం పిహెచ్సిలో వైద్యాధికారిగా పనిచేస్తున్న వేణుగోపాల్ రెడ్డి రాజుపాలెం కు బదిలీ.





**కొమరోలు పెన్ పవర్ జూన్ 18**

కొమరోలు మండలం రాజుపాలెం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణిగా పనిచేస్తున్న షేక్ రజిత్ భానును సాధారణ బదిలీలలో భాగంగా బేస్తవారి పేట మండలం మోక్షగుండం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యాధికారిణిగా నియమిస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ రజత్ భాను రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత ఐదు సంవత్సరాలుగా వైద్యాధికారిణిగా పనిచేస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సబ్ సెంటర్లను సమర్ధవంతంగా నిర్వహించారు దీనితో ఆమె రోగుల ఆదరాభిమానాలను పొందారు. అంతేకాక వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో పాటు ,పలువురు మండల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల ప్రజలతో ప్రశంసలు అందుకున్నారు. సాధారణ బదిలీలలో భాగంగా డాక్టర్ రజత్ భానును బేస్తవారిపేట మండలం మోక్షగుండంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేశారు. ఆమె స్థానంలో మోక్షగుండం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కడప వేణుగోపాల్ రెడ్డిని రాజుపాలెం కు వైద్యాధికారిగా నియమించారు. డాక్టరు కడప వేణుగోపాల్ రెడ్డి గతంలో రెండు పర్యాయాలు రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఒక పర్యాయం కొమరోలు లోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్యాధికారిగా విధులు నిర్వహించి రోగులకు మెరుగైన సేవలు అందించారు. దీనితో కొమరోలు మండల ప్రజలలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డికి మంచి గుర్తింపు ఉన్నందువల్ల ప్రజలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి రాకను స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి రాజుపాలెం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న కాలంలోనే ఆయనకు రాష్ట్ర జిల్లా స్థాయిలో ఉత్తమ వైద్యాధికారి అవార్డులు వరించాయి.

# సకాలంలో యోగ సాధనలో పాల్గొనాలి

– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 18**

యోగాసనాలలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని వేదికల వారీగా ట్యాగ్ చేసి, సకాలంలో వచ్చి పాల్గొనేలా పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చెప్పారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ హాజరయ్యారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే వారికి అవసరమైన సాధన, సర్టిఫికెట్ల ప్రదానముపై మరింతగా దృష్టి సారించాలని కె.విజయానంద్ చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డీఈవో కిరణ్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఆయుష్ విభాగ సీనియర్ వైద్యులు భీమ్ నాథ్, డిఆర్డిఏ పి.డి. నారాయణ, మెప్మా పీ.డీ. శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వరల్డ్ విజన్ సంస్థ ద్వారా బాలికలకు సైకిల్ పంపిణీ

**కందుకూరు పెన్ పవర్, జూన్ 18**

పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో వరల్డ్ విజన్ ఇండియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎవరైతే స్కూల్ కి వెళ్ళడానికి బస్ సౌకర్యం లేక నడిచి వెళ్లి చదువుకునే బాలికలకు 17 సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు మునిసిపల్ కమిషనర్ అనూష, డిప్యూటీ డి ఇ ఓ నరసింహం, కందుకూరు మండల విద్యాశాఖ అధికారి సుబ్బారావు రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మునిసిపల్ కమిషనర్ అనూష మాట్లాడుతూ చదువుకునే పిల్లలకు వారి సౌకర్యార్థం వరల్డ్ విజన్ సంస్థ వారు సైకిళ్ళు పంపిణీ చేయడం హర్షించ దగ్గ విషయం అని కొనియాడారు. ఈ సంస్థ కల్పించే ప్రతి మంచి అవకాశాన్ని విద్యార్థులు అందరూ వినియోగించుకొని మీ కెరీర్ లో చదువును అభివృద్ధి చేసి భవిష్యత్ తీర్చి దిద్దుకోవాలని, విద్యార్థుల కు సూచనలు ఇచ్చారు. డిప్యూటీ డి ఈవో పి ఏ నరసింహ మాట్లాడుతూ దూరప్రాంత నుండి స్కూల్ కి వచ్చే పిల్లలకు ఈ సైకిల్స్ ఎంతో




ఉపయోగడతాయి. ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని గొప్ప స్థాయి లోకి రావాలని విద్యార్థులందరు ను ఉద్దేశిని మాట్లాడారు. ఎంఈఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వరల్డ్ విజన్ సంస్థ పేద విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలనుండి స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్,గైడ్స్ బరువు తక్కువ పిల్లలకు ,ప్రెగ్నెంట్ ఉమెన్స్ కి నిత్యావసర వస్తువులు పంపిణీ పేద విద్యార్థులకు కాలేజీ ఫీజులు చెల్లిస్తూ ఎంతో మంది పిల్లలకు ,ఎడ్యుకేషన్ హెల్ప్ చేస్తున్నారు. వరల్డ్ విజన్ సంస్థ వారు ఈ విధమైన సేవా భావం కలిగి ఈ కందుకూరు మండలం లో పరిసర ప్రాంతాల్లో విజన్ కలిగిబ్ పని చేస్తున్నారు అందుకు వరల్డ్ విజన్ సంస్థ వారిని అభినందిస్తున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లో వరల్డ్ విజన్ మేనేజర్ కె యేషయ, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వై .పుల్లయ్య, వాలంటీర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు కంమ్యూనిటీ పెద్దలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# పల్లికోనలో పుస్తకాల పంపిణీ



**భట్టిప్రోలు,పెన్ పవర్, జూన్18:**

మండలం లోని పల్లి కోన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ సభ్యులు దున్న తిరుపతి బాబు ఆధ్వర్యంలో పుస్తకాలు,సమ దుస్తుల కిట్ లను బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దున్నా తిరుపతి బాబు, వెంకటేశ్వరరావు మాస్టర్,పులివర్తి సాల్మన్ రాజు మాస్టర్, స్కూల్ చైర్మన్ రావూరి నవీన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

## శవాలతో రాజకీయ పునాది రాళ్ళు..!

### నీది ఒక బ్రతుకేనా జగన్ ..?

### మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి ఫైర్..!



**మాచర్ల మాచర్ల జూన్ 18 (పెన్‌పవర్)**

శవాలతో రాజకీయ పునాది రాళ్ళు వేసుకున్న నీచుడు జగన్ రెడ్డి అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఫైర్ అయ్యారు. సత్తెనపల్లి నియోజకవర్గం, రెంటపాళ్ల గ్రామంలో జగన్ పర్యటనపై బుధవారం జూలకంటి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో జగన్ రెడ్డిలాంటి సైకో రాజకీయవేత్త మరొక ఉండరని మండిపడ్డారు. గత ఏడాది జగన్ మోసపూరిత మాటలు నమ్మి.., ఎన్నికల్లో వైసీపీ గెలుస్తోందని కోట్లలో బెట్టింగ్ కాసి, అప్పులై, ఆత్మహత్య చేసుకున్న నాయకుడు నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని ఇప్పుడు పరామర్శించడమేమిటని ప్రశ్నించారు. సోషల్ మీడియా ప్రచార పిచ్చితో కన్నుమిన్ను కానక కారుతో గుద్ది దళితుడిని పొట్టనపెట్టుకున్నారని అవేదన వ్యక్తం చేశారు. మానసిన దౌర్భాగ్యుడు కోటలో ఉన్నా.., పేట లో ఉన్నా.. శవం రాజకీయం మాత్రం కామాన్ ఎజెండా అని ఎద్దేవా చేశాడు. పల్నాడు ప్రజలకు ఏం చేశావని.., ప్రజలకు నీ సిగ్గులేని మొహం చూపించాడానికి వచ్చావని విమర్శించారు. ప్యాలెస్ నుంచి కాలకేయుడు కాలుబయటపెడితే చాలు.. పచ్చని చెట్లుతో పాటు ప్రజలకు సైతం ప్రమాదమేనని ఆరోపించారు. ఇప్పటికైనా మీ కారు టైర్ కింద నలిగిపోయిన దళిత వృద్ధుడు సింగయ్య కుటుంబానికి క్షమాపణ చెప్పి.., శవ రాజకీయాలు మానుకోవాలని జగన్ పల్నాడు పర్యటనను ఉద్దేశించి జూలకంటి హితవు పలికారు.

## మాదకద్రవ్యాల నివారణే ప్రధాన లక్ష్యం

### బాపట్ల పట్టణ ఎస్సై విజయ్ కుమార్





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 19**

బాపట్ల రైల్వే స్టేషన్లో ప్రయాణికుల బ్యాగులు తనిఖీలు డాగ్ స్క్వాడ్ టీం తో ముమ్మర తనిఖీలు మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడి ఆదేశాల మేరకు, బాపట్ల రైల్వే స్టేషన్ లో మరియు రైళ్లలో ప్రజల బ్యాగులను రైల్వే,సివిల్ పోలీసులు, ఈగల్ టీం సభ్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బిలాస్పూర్ తిరుపతి రైలును ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎక్కడ ఎటువంటి మాదకద్రవ్యా లాంటివి కనిపించకపోవడంతో ప్రజల వద్ద ఉన్న బ్యాగులు సూటి కేసులను పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్, ఆర్పిఎఫ్ సీఐ చంద్రశేఖర్, ఎస్సై మనోజ్ కుమార్,జిఆర్పి ఎస్ఐ సరస్వతి, పోలీస్ సిబ్బంది మరియు స్నైఫర్ డాగ్ మరియు డాగ్ స్క్వాడ్ సిబ్బంది ఉన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

### ఎస్బీఐ బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎం సతీష్కుమార్

### మాచర్ల రక్తదానం ప్రాణదానంతో సమానం -ఎస్బీఐ బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఎం సతీష్కుమార్

**మాచర్ల, జూన్ 18 (పెన్ పవర్)**

రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్ఐ మెయిన్ బ్రాంచీ చీఫ్ మేనేజర్ ఎం సతీష్ కుమార్ అన్నారు. బుధవారం ఉదయం మెయిన్ బ్రాంచీ అవరణలో రెడ్ క్రాస్ సొసైటి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన చీఫ్ మేనేజర్ ఎం సతీష్ కుమార్ మాట్లాడుతూ 1806కు ముందర బ్యాంక్ ఆఫ్ కలకత్తా, బ్యాంక్ ఆఫ్ మద్రాస్, బ్యాంక్ ఆఫ్ బెంగాల్లు ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 1806లో ఇంపిరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ఏర్పడిన బ్యాంక్లో పై 3 బ్యాండ్లను విలీనం చేసినట్లు తెలిపారు. దేశ స్వాతంత్రం తరువాత 1956 లో పార్లమెంట్ చట్టం ద్వార ఇంపిరియల్ బ్యాండ్ ఆఫ్ ఇండియాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా మార్చి ఖాతాదారులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారులకు సేవలు అందించేందుకు అనేక సవాళ్ళను ఎదుర్కోన్నట్లు వివరించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఖాతాదారులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్బీఐ బ్యాంక్ స్థాపించి జూలై 19 70 సంవత్సరాలని వివరించారు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా రెడ్ క్రాస్ సొసైటి సహకారంతో 70 వేల యూనిట్స్ బ్లడ్ సేకరించి రక్తం అవసరమైన వారికి అందించలాని తమ బ్యాండ్ నిర్ణయించినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఎస్బిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లడ్ డోనేషన్ ప్రోగ్రామ్లో భాగంగా బుధవారం మాచర్ల మెయిన్ బ్యాంక్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా 30 మంది స్పందించగా వారి నుండి రెడ్ క్రాస్ సోసైటీ వారు



రక్తం సేకరించినట్లు తెలిపారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో బ్యాంక్ మాచర్ల క్లస్టర్ పరిధిలోని అధికారులు అశోక్ కుమార్, పున్నారావు, సంజీవ్ కుమార్, రబ్బాని, యశ్వంత్, షరీఫ్, సునీల్ కుమార్, సందీప్ కుమార్, హరిమనోహర శ్రాస్తి, కిరిషా, రత్న్యశ్రీ, పలువురు ఖాతాదారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్ఐ మెయిన్ బ్రాంచీ చీఫ్ మేనేజర్ ఎం సతీష్ కుమార్ అన్నారు. బుధవారం ఉదయం మెయిన్ బ్రాంచీ అవరణలో రెడ్ క్రాస్ సొసైటి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన చీఫ్ మేనేజర్ ఎం సతీష్ కుమార్ మాట్లాడుతూ 1806కు ముందర బ్యాంక్ ఆఫ్ కలకత్తా, బ్యాంక్ ఆఫ్ మద్రాస్, బ్యాంక్ ఆఫ్ బెంగాల్లు ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 1806లో ఇంపిరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ఏర్పడిన బ్యాంక్లో పై 3 బ్యాండ్లను విలీనం చేసినట్లు తెలిపారు. దేశ స్వాతంత్రం తరువాత 1956 లో పార్లమెంట్ చట్టం ద్వార ఇంపిరియల్ బ్యాండ్ ఆఫ్ ఇండియాను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా మార్చి ఖాతాదారులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారులకు సేవలు అందించేందుకు అనేక సవాళ్ళను ఎదుర్కోన్నట్లు వివరించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఖాతాదారులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్బీఐ బ్యాంక్ స్థాపించి జూలై 19 70 సంవత్సరాలని వివరించారు. ఈ నేపథ్యంలో దేశ వ్యాప్తంగా రెడ్ క్రాస్ సొసైటి సహకారంతో 70 వేల యూనిట్స్ బ్లడ్ సేకరించి రక్తం అవసరమైన వారికి అందించలాని తమ బ్యాండ్ నిర్ణయించినట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా ఎస్బిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లడ్ డోనేషన్ ప్రోగ్రామ్లో భాగంగా బుధవారం మాచర్ల మెయిన్ బ్యాంక్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా 30 మంది స్పందించగా వారి నుండి రెడ్ క్రాస్ సోసైటీ వారు రక్తం సేకరించినట్లు తెలిపారు. రక్తదానం చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో బ్యాంక్ మాచర్ల క్లస్టర్ పరిధిలోని అధికారులు అశోక్ కుమార్, పున్నారావు, సంజీవ్ కుమార్, రబ్బాని, యశ్వంత్, షరీఫ్, సునీల్ కుమార్, సందీప్ కుమార్, హరిమనోహర శ్రాస్తి, కిరిషా, రత్న్యశ్రీ, పలువురు ఖాతాదారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# నాగమల్లేశ్వర్రావు కుటుంబమేనా...

### డ్రైవర్ సుబ్రహ్మణ్యం, కోడికత్తి శీను కుటుంబాలు గుర్తులేవా జగన్

**జగన్ నిర్లక్ష్యం.. వైసీపీనేతల పెడధోరణే వృద్ధుడు సింగయ్య, మరొకరి చావుకి కారణం :ప్రత్తిపాటి.**

**జగన్ ప్రతి ఆలోచన.. ప్రతి అడుగు... ప్రతి వేషం తన కుట్ర రాజకీయాల్లో భాగమే : ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 18**

జగన్ చెప్పిన మాటలు నమ్మి... వైనాట్ 175, మనమే గెలుస్తున్నాం... 9వ తేదీనే ప్రమాణ స్వీకారం అన్న ఆయన అతి ఆత్మవిశ్వాసం చూసి, జగన్ పై ఉన్న వెర్రి అభిమానంతో అప్పులుచేసి మరీ నాగమల్లేశ్వరావు గత ఎన్నికల వేళ వైసీపీ గెలుపుపై భారీస్థాయిలో పందేలు కాసేడు. ఫలితాలు వెలువడ్డాక వైసీపీ ఓటమిపై ప్రజల్లో వ్యక్తమైన హర్షాతిరేకాలను చూసి తట్టుకోలేక, అవమానభారంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రజల నాడిని పసిగట్టలేని జగన్ పిచ్చిఆలోచనలకు అన్యాయంగా నాగమల్లేశ్వరరావు బలైపోయాడు. గతేడాది జూన్ 9న నాగమల్లేశ్వరరావు చనిపోతే, జగన్ కు ఇప్పుడు ఆయన కుటుంబాన్ని పరామర్శించాలనే ఆలోచన రావడం సిగ్గుచేటు. నాగమల్లేశ్వరరావు జగన్ చెప్పినంత అమాయకుడు కాదు. అతనిపై వైసీపీ ప్రభుత్వంలోనే రెండుకేసులు నమోదయ్యాయి. తర్వాత వివిధ నేరాల్లో పలుసెక్షన్ల కింద అతనిపై పోలీసులు కేసులు పెట్టడం జరిగింది. నాగమల్లేశ్వరరావు చనిపోయింది జూన్ 9న అయితే.. కూటమిప్రభుత్వం ఏర్పడింది జూన్ 12న. అలాంటప్పుడు అతని చావుకు, టీడీపీ... కూటమిప్రభుత్వం ఎలా కారణం అవుతాయో జగన్ చెప్పాలి? నాగమల్లేశ్వరరావు కుటుంబంపై జగన్ కు అంతటి ప్రేమాభిమానాలే ఉంటే అతని అప్పులు తీర్చి, పోయిన పరువుప్రతిష్ఠలు కాపాడి, మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఆలోచన ఎందుకు చేయడు?

**వినుకొండ.. తెనాలి.. తాజాగా సత్తెనపల్లి ఘటన. ప్రతీది తన రాజకీయానికి వాడుకోవాలన్నదే జగన్ ఆలోచన**

ఎప్పుడో జరిగిన ఘటనల్ని కూడా ఇప్పుడు తన రాజకీయాలకు వాడుకుంటున్న జగన్ కు.. తన హయాంలో తన నియంత్రత్వ, రాక్షస పాలనకు బలైన వారి కుటుంబాలు గుర్తుకు రాకపోవడం విచారకరం. డ్రైవర్ సుబ్రహ్మణ్యం.. కోడికత్తి శీను.. డాక్టర్ సుధాకర్.. అబ్దుల్ సలాం




కుటుంబాలు జగన్ కు ఎందుకు గుర్తులేవు? జగన్ ప్రతి ఆలోచన.. ప్రతి అడుగు... ప్రతి చర్య ఆయన కుట్ర రాజకీయాల్లో భాగమనే చెప్పాలి. అందుకే ఎప్పుడు ఏది తనకు..తన రాజకీయానికి పనికొస్తుందో దాన్నే ఆయన తన స్వార్థానికి వాడుకునే ప్రయత్నం చేస్తాడు. దానిలో భాగమే వినుకొండలో రౌడీషీటర్, తెనాలిలో గంజాయి బ్యాచ్.. సత్తెనపల్లిలో నాగమల్లేశ్వరరావు కుటుంబాలకు పరామర్శ. మిర్చిరైతులకు పరామర్శ పేరుతో గుంటూరు మిర్చియార్డ్ లో, పొదిలి పొగాకు కొనుగోలు కేంద్రంలో చేసింది కూడా జగన్ మార్క్ రాజకీయమే కానీ, నిజంగా రైతులకు న్యాయం చేయాలని కాదు. సత్తెనపల్లి పర్యటనలో పోలీసుల ఆంక్షలు, సూచనల్ని పెడచెవిన పెట్టిన జగన్ నిర్లక్ష్యం.. వైసీపీనేతల విచ్చలవిడి ప్రవర్తనే వెంగళాయపాలెం వాసి సింగయ్య, మరోవ్యక్తి మరణానికి కారణం అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

## పేటలో ముమ్మర తనిఖీ 13 వాహనాలపై కేసులు, రూ. 90,830 జరిమానా



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 18:**

పట్టణంలో మూడు ప్రభుత్వ శాఖల అధికారులు సంయుక్తంగా విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలను నిర్వహించారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కఠిన చర్యలు తీసుకున్నారు.ఈ తనిఖీలలో భాగంగా మొత్తం 45 వాహనాలను పరిశీలించగా, 13 వాహనాలపై కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా వాహనాల ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్ లేనివి, పన్నులు చెల్లించనివి, హెల్మెట్ ధరించని వాహనాలను అధికారులు గుర్తించారు. నిబంధనలను ఉల్లంఘించిన మూడు వాహనాలను సీజ్ చేశారు. ఈ తనిఖీల ద్వారా మొత్తం రూ. 90,830 జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో మూడు వేర్వేరు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని, నిబంధనల అమలు పట్ల తమ నిబద్ధతను చాటారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు, తద్వారా రహదారి భద్రతను మెరుగుపరచడం, ట్రాఫిక్ నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# యోగా డే తో రాష్ట్రఖ్యాతి ఇనుమడిస్తుంది: ప్రత్తిపాటి

### యోగా దినోత్సవ నిర్వహణపై మంత్రి నారాయణ నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి..

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 18**

అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణతో రాష్ట్ర ఖ్యాతి ఖండాంతరాల్లో ఇనుమడిస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం బీజేపీ శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారాయణ నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గ యోగాంధ్ర కార్యకలాపాల బాధ్యతలు ప్రభుత్వం ప్రత్తిపాటికి అప్పగించిన నేపథ్యంలో గత కొన్ని రోజులుగా ఆయన విశాఖపట్నంలోనే ఉండి యోగా డే నిర్వహణ ఏర్పాట్లలో తలమునకలయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మంత్రి నారాయణ నిర్వహించిన సమీక్ష సమావేశానంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చక్కటి సమన్వయంతో సీఎం ఆలోచనలకు కార్యరూపమిచ్చినట్టు ప్రత్తిపాటి తెలిపారు. 21న సాగర




తీరాన జరిగే యోగా వేడుకతో నవ్యాంధ్రప్రదేశ్ పేరు ప్రఖ్యాతులపై అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరుగుతుందని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ యోగాడే కు హాజరయ్యే వారు అధికారయంత్రాంగం సూచనల ప్రకారం నడుచుకొని, కార్యక్రమాన్ని కనీవినీ ఎరుగనివిధంగా విజయవంతం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. విశాఖపట్నం నగరవాసులందరూ ఈ కార్యక్రమంలో భాగమై, భారీ స్థాయిలో విజయవంతం చేయాలన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి 583 బస్సుల ద్వారా 26 వేల మంది కార్యక్రమానికి వచ్చేలా చూడాలని మంత్రి నారాయణ సూచించినట్టు ప్రత్తిపాటి తెలిపారు. యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇతర ప్రముఖులు హాజరవుతున్నందున కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లు చేసినట్టు, 326 కంపార్ట్‌మెంట్లకు గాను, 2,000 సీసీటీవీ కెమెరాలు, ఎల్ఈడీ స్క్రీన్లు అమర్చినట్టు ప్రత్తిపాటి తెలియచేశారు. సమీక్ష సమావేశంలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, మాజీ ఎమ్మెల్సీ రాజు, నజీర్, ఉషా కిరణ్ , సురేష్ బాబు, జోనల్ కమిషనర్లు రాము, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

## విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన ఎం.ఈ.ఓ

**కావలి పెన్ పవర్ - జూన్ 18**

కావలి మున్సిపాలిటీ పరిధిలో గల పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య చేతుల మీదుగా నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, పలకలు, బలపాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ గోవిందయ్య మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నారని మంచి రుచికరంగా భోజనం ఉంటుందని పిల్లలు సంతోషంగా తింటున్నారని ఆయన అన్నారు ,కేవలం విద్య ద్వారా మాత్రమే సమాజంలో ఉన్నత స్థానానికి ఎదగ గలమని రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉపయోగించుకొని నాగరిక సమాజంలో మంచి స్థాయిలో ఉండాలని అన్నారు. బాల్య వివాహాలు చేయవద్దని 6 నుండి 14 సంవత్సరాల లోపు ప్రతి పిల్లవాడు పాఠశాలలో ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మురాజ్, పి. వేణుగోపాల్, ఎన్. పద్మ, ఎస్ ఎం సి చైర్మన్ కె. ఇంద్రజ , అంగన్వాడి వర్కర్ శారద, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కమనీయం శ్రీ వెంగమాంబ కళ్యాణం

### పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్





**ఉదయగిరి పెన్ పవర్ - జూన్ 18**

దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ వేంగమాంబ పేరంటాల అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు పసుపు కుంకుమ కార్యక్రమం తదుపరి అమ్మవారి కళ్యాణోత్సవం కన్నుల పండుగ కమనీయంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉదయాన్నే అమ్మవారికి గురవయ్య నాయుడు దంపతులకు అభిషేక కార్యక్రమాలు జరిపించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ వేదికపై అధిష్టింప చేశారు. వేద పండితులు అమ్మవారి కళ్యాణాన్ని శాస్త్ర విధిగా జరిపించారు. ముందుగా అమ్మవారి చరిత్రను వివరిస్తూ భక్తులకు తెలిపారు. అనంతరం అమ్మవారి కళ్యాణ తంతును శాస్త్రవిధిగా వేదమంత్రాలతో నిర్వహించారు. కళ్యాణ ఘట్టంలో అతి ముఖ్యమైనది గుణజీర ధారణ గావించారు. తదుపరి మాంగల్య ధారణ గావించారు. మాంగల్యాన్ని భక్తులందరికీ దర్శించే విధంగా దర్శన భాగ్యం కలిగించారు. కళ్యాణంలో చివరిగా ముత్యాల తలంబ్రాలను పోశారు. భక్తులు అమ్మవారి కళ్యాణాన్ని కనులారా దర్శించి మానసిక ఆనందాన్ని పొందారు. తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమాలను ఆలయ ఈవో ఉషశ్రీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కావలి డిఎస్పి పి శ్రీధర్ కలిగిరి సి ఐ వెంకటనారాయణ ఇతర మండలాల ఎస్ఐలు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ భారత ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు కుమార్తె ఎం దీపా వెంకట్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, కాకర్ల వెంకట్, మల్లంపాటి గురవయ్య నాయుడు, మాలేపాటి చైతన్య, ఉండేలా గురవారెడ్డి, దామా మహేష్, పేలపూడి వెంకటరత్నం, ఎల్ సి రమణారెడ్డి, శ్రీ కుర్తి రవీంద్రబాబు, చంద్ర మధుసూదన్ రావు, గణపం సుదర్శన్ రెడ్డి కొట్టే వెంకటేశ్వర్లు మధుమోహన్ రెడ్డి సోదరులు మల్లికార్జున గూడ నరసారెడ్డి, గాలి రామ్మోహన్ నాయుడు, బొల్లినేని రామారావు, ఆలయ పాలకమండలి చైర్మన్లు తుమ్మల సురేష్ బాబు, పచ్చువ కరుణాకర్, పచ్చువ వెంకటేశ్వర్లు, పచ్చువ వెంగయ్య వేమూరి ముసలయ్య ఇతర సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.




# మృత్యువు ఒడిలో చదువులు

### ప్రమాదం జరిగితే గాని విద్యాశాఖ అధికారులు స్పందించరా.
### లక్ష్మీపురం గ్రామంలో శిధిలావస్థకు చేరిన పాఠశాల

83,84,85

**కావలి రూరల్ - పెన్ పవర్ జూన్ 18**

పిల్లల చక్కని చదువులకు నిలయమై బంగారు భవితకు బాటలు పరిచే గుడి లాంటి బడి నేడు శిధిలావస్థకు చేరింది ఎప్పుడు ప్రమాదం పొంచుకొస్తుందో అని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్న పరిస్థితి లక్ష్మీపురం గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే కావలి రూరల్ మండలం పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరింది. ఈ పాఠశాలలో ఒక టీచర్ 11మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

అయితే ఈ పాఠశాల శిథిలావస్థకు చేరడంతో పై కప్పు స్లాబ్ పెచ్చులూడి పడుతున్నాయి. పిల్లర్లోని ఇనుప సువ్వలు బయటికి వచ్చి కూలిపోయేందుకు సిద్ధంగా ఉంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పాఠశాలకు పిల్లలను పంపించేందుకు వెనుకడుగు వేస్తున్నారు. ఈ పాఠశాలలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు ఉంది 11 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ వరండాలో మధ్యాహ్నం భోజనం పెడుతున్నారు. వరండా, తరగతి గది స్లాబులో పెచ్చులూడి పడిపోతున్నాయి ఏ సమయంలో ఎక్కడ పెచ్చులు పిల్లల మీద పడిపోతాయోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం స్లాబ్ నుంచి నీరు కారుతూ తరగతి గదుల్లో నీళ్లు నిలువ ఉండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో శిథిలావస్థకు చేరిన పాఠశాలల భవనం గురించి విన్నవించిన ఫలితం లేదని గ్రామస్తులు అంటున్నారు. ఏడాది క్రితం వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్లో మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ స్కూల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలన్న ఆశయం గొప్పదే అయినప్పటికీ పాలకుల నిర్లక్ష్యమో లేక అధికారుల పర్యవేక్షణ లోపం తెలియదు కానీ ఆ పాఠశాల సమస్యలకు నిలయంగా మారింది. ఇలా చెప్పుకుంటూ పోతే పాఠశాల మొత్తం సమస్యలే ఈ పాఠశాలలో విద్యార్థులు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొత్త ప్రభుత్వ హయాంలోనైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.





## ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోండి

### ఇంచార్జి డిపో మేనేజర్‌కి ఫిర్యాదు చేసిన ప్రయాణికుడు



**కావలి పెన్ పవర్ - జూన్ 18**

కావలి ఆర్.టీ.సి. బస్ స్టాండ్ లోని స్టాల్స్ లో అధిక ధరలకు వాటర్, ఇతర వస్తువులు అమ్ముతూ ప్రయాణికులను దోచుకుంటున్నారని, సతీష్ అనే ప్రయాణికుడు బుధవారం ఆర్.టీ.సి. ఇంచార్జి డిపో మేనేజర్ రావూరి శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ అల్లూరు నుండి కావలికి వచ్చి బస్సు దిగి, దాహంగా ఉండి, వాటర్ బాటిల్ కొంటె 1/2 లీ. బాటిల్ 10 రూపాయలు ధర కాగా, 15 రూపాయలు వసూలు చేశారన్నారు. తనతో పాటు మరో వ్యక్తి 1 లీ వాటర్ బాటిల్ కొంటె 20 రూపాయల ధరకు బదులుగా రు. 25.లు వసూలు చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా బస్టాండ్ లో ఏమైనా తినుబండారాలు కొంటె కూడా బయట కన్నా ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని తెలిపారు. ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్న అలాంటివారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సతీష్ డిమాండ్ చేశారు.



## సంక్షేమ పథకాలను కొనసాగించాలి

### మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

**కావలి పెన్ పవర్- జూన్ 18**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను కొనసాగించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం అనుబంధ మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి వై. కృష్ణమోహన్ మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులు చాలీచాలని జీతాలతో పనులు చేస్తుంటారని వీరి పిల్లలకు తల్లికి వందనం డబ్బులు పడలేదని కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా చూపించి సంక్షేమ పథకాలకు కోత పెట్టడం చాలా అన్యాయమని అన్నారు. మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని కొనసాగించాలని మన ముఖ్యమంత్రి ఎన్నికల వాగ్దానంలో 25 వేల లోపు వేతనాలు ఉన్న వారందరి సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలలో కోత పెట్టడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని తల్లికి వందనం డబ్బులు ఇవ్వాలని అలా జరగని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాబు, శినయ్య, పోలయ్య, బిడుదల మహేష్ మహిళా నాయకులు పల్లెపాటి అనిత, అలేఖ్య తో పాటు కార్మికులు పాల్గొన్నారు.



# డసాల్ట్ సంస్థతో అనిల్ అంబానీ కంపెనీ డీల్.. ఫాల్కన్ జెట్స్ తయారీ.. దూసుకుపోతున్న స్టాక్



**హైదరాబాద్ పెన్ పవర్:** అనిల్ అంబానీ ఇదొక ఫెయిల్డ్ బిజినెస్ మెన్ స్టోరీ అంటూ గతంలో వార్తలు వచ్చేవి. కానీ ప్రస్తుతం ఆయన ప్రయాణం లక్షల మంది యువ వ్యాపారవేత్తలకు మార్గదర్శకంగా మారుతోంది. పడటం కాదు దాని నుంచి తిరిగి ఎలా లేవాలి, ఎలా నిలదొక్కుకోవాలి అనే అంశాలను అనిల్ జీవితం అందిస్తోంది. వ్యాపారవేత్తగా తన రెండవ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన అంబానీ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులు, విజయాలతో ముందుకు సాగుతున్నారు. తాజాగా అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్ ఫ్రా సంస్థ రఫెల్ యుద్ధ విమానాల తయారీ సంస్థ డసాల్ట్ ఏవియేషన్ సంస్థతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. దీని కింద కంపెనీ అనుబంధ సంస్థ రిలయన్స్ ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఫ్రెంచ్ సంస్థ డసాల్ట్ ఏవియేషన్ మధ్య డీల్ జరిగింది. దీనికింద డసాల్ట్ సంస్థకు చెందిన ఫాల్కన్ 2000 బిజినెస్ట్ జెట్లను సంయుక్తంగా భారతదేశంలో తయారు చేసేందుకు ఇరు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ వార్త బయటకు రావటంతో రిలయన్స్ ఇన్ ఫ్రా సంస్థ షేర్లు నేడు 5 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ తాకాయి. ఒప్పందం కింద డసాల్ట్ సంస్థ తొలిసారిగా భారతదేశంలో తన ఫాల్కన్ విమానాలను అసెంబుల్ చేయాలని నిర్ణయించింది. ఫ్రాన్స్ బయట వీటిని అమెరికా, కెనడా, బ్రెజిల్ లో ఉత్పత్తి చేస్తుండగా ఈ జాబితాలోకి భారత దేశం కూడా అంబానీ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా ఎంట్రీ ఇచ్చింది. 2028 చివరి నాటికి కార్పొరేట్, సైనిక అవసరాల కోసం డసాల్ట్ మేడ్ ఇన్ ఇండియా ఫాల్కన్ 2000 జెట్స్ డెలివరీని మ్మొదలుపెట్టే లక్ష్యంతో తాజా డీల్ జరిగింది. రిలయన్స్ ఇన్ ఫ్రా సంస్థ వరుసగా డిఫెన్స్ రంగంలో అనేక ప్రాజెక్టులను చేపడుతూ వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కిస్తోంది. దీని ఫలితంగా గడచిన ఏడాది కాలంలో కంపెనీ షేర్లు ఏకంగా 83 శాతం పెరిగి ఇన్వెస్టర్లకు భారీ రాబడులను అందించాయి. అలాగే కంపెనీ షేర్లు 2025 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 20 శాతానికి పైగా రాబడిని అందించాయి. కంపెనీ షేర్ల 52 వారాల గరిష్ఠ ధర రూ.421 వద్ద ఉండగా.. నేడు మార్కెట్లు ముగిసే సమయంలో స్టాక్ ధర ఒక్కోటి రూ. 386.50 వద్ద తన ప్రయాణాన్ని ముగించింది.

# బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్.. హాజరుకాని కిషన్ రెడ్డి, బండి సంజయ్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ చేపడుతోన్న బనకచర్ల ప్రాజెక్టుపై అఖిలపక్ష ఎంపీలతో తెలంగాణ సచివాలయంలో ఇరిగేషన్ శాఖ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తోంది. బనకచర్ల వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని వివరిస్తున్నారు ఇరిగేషన్ అధికారులు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్




రెడ్డి, సురేష్ షెట్కార్,రేణుకా చౌదరి,ఎంపీ చామల, ఓవైసీ, బీజేపీ నుంచి డీకే అరుణ,రఘునందన్ రావు, బీఆర్ఎస్ నుంచి రవిచంద్రన్ హాజరయ్యారు. ఈ సమావేశానికి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ హాజరు కాలేదు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్.. బనకచర్లపై కేంద్రానికి ఏపీ ఫ్రీ ఫిజిబులిటీ సమర్పించిందన్నారు.ఏపీ పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘించిందని చెప్పారు.అన్ని పార్టీలను మేము సంప్రదించాం.. బనకచర్లపై అన్ని పార్టీల ఎంపీల అభిప్రాయాలు కీలకమన్నారు. సీఎం సూచనలతో అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు.

# రెండో బిడ్డకు జన్మనిచ్చిన టాలీవుడ్ హీరోయిన్?.. పోస్ట్ పెట్టింది సరే.. ఎందుకింత సీక్రెట్?

**హైదరాబాద్ పెన్ పవర్:** టాలీవుడ్ బ్యూటీ ఇలియానా క్రేజ్ ఎలాంటిదో అందరికీ తెలిసిందే. తెలుగుతో పాటు తమిళ, హిందీ, కన్నడలో పలు మూవీస్ చేసి స్టార్ డం




సంపాదించుకుంది. ఇప్పుడీ ఈ బ్యూటీ సినిమాలకు దూరంగా ఉంటూ ఫ్యామిలీ లైఫ్ లీడ్ చేస్తోంది. ఇలియానా పోర్చుగీసుకి చెందిన వ్యాపార వేత్త మైఖేల్ డోలన్?ను పెళ్లాడిన విషయం తెలిసిందే. ఈ జంటకి ఆగస్టు 2023 సంవత్సరంలో కొడుకు పుట్టాడు. ఇక ఇటీవల ఆమె రెండోసారి కూడా తల్లి కాబోతోందని వార్తలొచ్చాయి. అయితే, ఇటీవలే ఫాదర్స్ డే సందర్భంగా ఓ పోస్ట్ పెట్టి అందరికీ సర్ప్రైజ్ ఇచ్చింది.అందులో తన భర్త డోలన్.. పసికందును ముద్దాడుతున్న ఫొటోను షేర్ చేసింది. దానికి బెస్ట్ డాడీ అని క్యాప్షన్ ఇచ్చింది. రోజుల బిడ్డతో ఉన్న ఆ ఫోటో కనిపించడంతో నెటిజన్లు 'ఇలియానా రెండో బిడ్డకు జన్మనిచ్చిందా?" అని ప్రశ్నిస్తున్నారు.మరి ఈ విషయంపై మాత్రం ఎలాంటి క్లారిటీ ఇవ్వకుండా సీక్రెట్ గానే ఉంచారు. అభిమానులు మాత్రం ఇలియానా అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. త్వరలో మంచి రోజు చూసి చెబుతుందేమో చూడాలని? పోస్ట్ పెట్టింది సరే..ఎందుకింత సీక్రెట్ ఉంచుతుంది? అనౌన్స్ చేయొచ్చు కదా.. ? అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

ఇక ఇలియానా కెరీర్ వి షయానికి వస్తే. తెలుగుతో పాటు తమిళం, హిందీ. భాషల్లో నటించి తన మార్క్ వేసింది. ఇటీవల ఆమె 'దోబెర్ దో ప్యార్' అనే హిందీ చిత్రంలో కనిపించింది. అయితే ప్రెగ్నెన్సీ కారణంగా ఆమె 'రైడ్ 2' వంటి పెద్ద అవకాశాలను వదులుకోవాల్సి వచ్చింది.చివరగా తెలుగులో అమర్ అక్బర్ ఆంటోని సినిమాలో నటించింది. 2024లో "డో ఔర్ డో ప్యార్" అనే హిందీ మూవీలో నటించింది. షీర్షా గుహా ఠాకుర్తా తెరకెక్కించిన రొమాంటిక్ కామెడీ మూవీలో విద్యా బాలన్, ప్రతీక్ గాంధీ కీలక పాత్రల్లో కనిపించారు.ఆ తర్వాత సోషల్ మీడియాలో వరుస పోస్టులతోనే తెలుగు ప్రేక్షకులకు కనిపిస్తుంది.

# ఇరాన్ యుద్ధంలోకి దిగబోతున్నాం: ట్రంప్ ప్రకటనతో మూడో ప్రపంచ యుద్ధం వచ్చేసిందా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** గడచిన ఆరు రోజులుగా ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య దాడులు ప్రతిదాడులు తారా స్థాయికి చేరాయి. అమెరికా పదేపదే హెచ్చరించినప్పటికీ అవి అస్సలు పట్టించుకోని ఇరాన్ సుప్రీం కమాండర్ ఖమేనీ. ఇరాన్ లొంగిపోదని ఖమేనీ తాజాగా ఒక టీవీ ప్రసంగం ద్వారా ప్రకటించారు. ఏదైనా %ఖూ% సైనిక జోక్యం కోలుకోలేని నష్టాన్ని తెస్తుందని ఆయన అన్నారు. ఇజ్రాయెల్ రాత్రి దాడుల తర్వాత వేల మంది ప్రజలు టెహ్రాన్ ప్రాంతాన్ని వీడి వెళ్లిపోయిన తరుణంలో ఖమేనీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమెరికా యుద్ధంలోకి దిగితే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఖమేనీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే మరోపక్క అమెరికా మాత్రం ఇజ్రాయెల్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొనే అంశంపై ఆలోచినట్లు వెల్లడైంది. ప్రస్తుతం ఇరాన్ బేషరతుగా సరెండర్ కావాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును తిరస్కరిస్తున్నట్లు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ తన తాజా టీవీ ప్రసంగంలో వెల్లడించారు. ఈ పరిస్థితులు ప్రస్తుతం మూడో ప్రపంచ యుద్ధం దిశగా దారితీస్తున్నాయని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఇరాన్ దేశంతో యుద్ధం ఇజ్రాయెల్ కు భారీ భారంగా మారుతోంది. అయితే ప్రస్తుతం ఇజ్రాయెల్ వద్ద ఉన్న ఐరన్ డోమ్ రక్షణ వ్యవస్థ ఇంటర్ సెప్టార్లు కేవలం 10 రోజులకు సరిపోతాయని వెల్లడైంది. ఈ తరుణంలో అమెరికా నుంచి సరఫరాలు పెంచుకోవటం లేదా నేరుగా అమెరికా సైనికులు యుద్ధ రంగంలోకి దిగటం అనే రెండు చివరి ఆప్షన్లు మిగిలి ఉన్నాయని యుద్ధ నిపుణులు చెబుతున్నారు. ఇజ్రాయెల్ చేస్తున్న బాంబు దాడుల నుంచి తనను తాను రక్షించుకునే "చట్టబద్ధమైన" హక్కు ఇరాన్‌కు ఉందని టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్ వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో ఇజ్రాయెల్‌కు అమెరికా ప్రత్యక్ష సైనిక సహాయం అందించడం వల్ల మధ్యప్రాచ్యం తీవ్రంగా అస్థిరపడుతుందని రష్యా ఉప విదేశాంగ మంత్రి సెర్గీ ర్యాబ్కోవ్ బుధవారం హెచ్చరించారు. గడచిన 5 రోజుల్లో ఇజ్రాయెల్ చేసిన దాడులతో ఇరాన్ లోని 1100 ప్రాంతాల్లో బాంబుల మోత మోగింది.

**ఇరాన్ కి ట్రంప్ వార్నింగ్..**

సుప్రీం లీడర్ అని చెప్పుకుంటున్న ఖమేనీ ఎక్కడ దాక్కున్నాడో ఖచ్చితమైన ప్రదేశం తమకు తెలుసని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో అన్నారు. ఆయన తమకు చాలా ఈజీ టార్గెట్ అని, అయితే అతడిని తాము చంపాలని అనుకోవటం లేదని చెప్పారు. కనీసం ప్రస్తుతానికి చంపే ఉద్దేశంలో లేనట్లు చెప్పారు. అయితే తాము సామాన్య ప్రజలు, అమెరికా సైనికులపై దాడులను సహించబోమని హెచ్చరించారు. తమ సహనాన్ని పరీక్షించొద్దని.. దీనిని మీరు త్వరగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాయని తాను భావిస్తున్నట్లు ఖమేనీకి వార్నింగ్ ఇచ్చారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం: సోదరుడి పాడె మోసిన రమేష్ విశ్వాస్..భావోద్వేగ వీడియో వైరల్

**హైదరాబాద్ పెన్ పవర్:** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం ఎంత విషాదాన్ని మిగిల్చిందో తెలిసిందే..ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు, సిబ్బందితోపాటు 54 మంది బీజే మెడికల్ కాలేజీ మెడికోలు కూడా ప్రాణాలు కోల్పోయారు. చరిత్రలోనే అత్యంత విధ్వంసకరమైన అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ఒకే ఒక్కడు రమేష్ విశ్వాస్ బతికి బయటపడ్డాడు.. అయితే ఇదే ప్రమాదంలో రమేష్ విశ్వాస్ సోదరుడు అజయ్ రమేష్ కూడా ప్రాణాలో కోల్పోయారు. బుధవారం(జూన్18) దయ్యూలో అజయ్ అంత్యక్రియల్లో పాడే మోస్తూ రమేష్ విశ్వాస్ పాడే మోస్తూ విలపిస్తున్న దృశ్యాలకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

బుధవారం జరిగిన అజయ్ విశ్వాస్ అంత్యక్రియాల్లో విమాన ప్రమాదం నుంచి బయటపడిన ఒకే ఒక్కడు రమేష్ విశ్వాస్ పాల్గొన్నాడు. ఈ ప్రమాదంలోనే ప్రాణాలు కోల్పోయిన వారిలో ఒకరు అజయ్ విశ్వాస్.. ఈ వీడియోలు రమేష్ ఇంకా కాలిన గాయాల నుంచి ఇంకా కోలుకోలేదు..అయినా అతని కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి సోదరుడు అంతిమయాత్రలో పాల్గొన్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. సోదరుడి పాడె మోస్తూ రోదిస్తూ కనిపించారు రమేష్ విశ్వాస్.

**విమాన ప్రమాద మృతులకు అంత్యక్రియలు..**



అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి డీఎన్ ఏ టెస్ట్ ద్వారా మృతదేహాలను గుర్తించి బంధువులకు అప్పగించారు అధికారులు. డీఎన్ఏ పరీక్షల ద్వారా ఇప్పటివరకు 190 మంది ప్రమాద బాధితులను గుర్తించారు. 159 మృతదేహాలను ఇప్పటికే కుటుంబాలకు అప్పగించామని అధికారులు బుధవారం తెలిపారు. ఈ ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ అంత్యక్రియలు సోమవారం పూర్తి రాష్ట్ర గౌరవాలతో మహారాష్ట్రలో జరిగాయి. మంగళవారం కెప్టెన్ సుమీత్ సభర్వాల్, సీనియర్ సిబ్బంది అపర్ణ మహాదిక్, మైథిలి పాటిల్ లకు వారి స్వస్థలాలైన ముంబై, రాయ్ గఢ్, గోరేగావ్ లలో అంత్యక్రియలు జరిగాయి. ఈ ప్రమాదంలో నే ప్రాణాలు కోల్పోయిన అజయ్ విశ్వాస్ అంత్యక్రియలు గోవాలో అజయ్ విశ్వాస్ అంత్యక్రియలు బుధవారం జరిగాయి. సోదరుడి అంత్యక్రియల్లో కాలిన గాయాలతోనే రమేష్ విశ్వాస్ పాల్గొన్న హృదయ విదారక దృశ్యాలు అందరిని కలిచివేశాయి.

# ఆ పని ఇంకా పూర్తి చేయలేదా? ఐతే మీ బ్యాంక్ లాకర్ సీజ్ అవ్వొచ్చు తెలుసా..!




**హైదరాబాద్ పెన్ పవర్:** నేటి కాలంలో బ్యాంకులో లాకర్ కలిగి ఉండటం చాలా సర్వ సాధారణంగా మారిపోయింది. ఎందుకంటే విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు, ఇతర వస్తువులను ఇంట్లో ఉంచుకోవటం కంటే లాకర్లలో భద్రపరచుకోవటం సేఫ్ అని చాలా మంది భావిస్తున్నారు. అయితే లాకర్లకు సంబంధించిన నిబంధనలను రిజర్వు బ్యాంక్ మార్పు చేయగా దానికి సంబంధించి కొత్త అగ్రిమెంట్లను బ్యాంకులు తమ ఖాతాదారులతో తిరిగి సంతకాలు తీసుకుంటున్నాయి.

రిజర్వు బ్యాంక్ తీసుకొచ్చిన కొత్త రూల్స్ ప్రకారం ఖాతాదారులు తమ బ్యాంక్ లాకర్లకు సంబంధించిన కొత్త అగ్రిమెంట్లపై సంతకం చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికీ చాలా మంది దానిని పూర్తి చేయలేదని వెల్లడైంది. ఈ ప్రక్రియను పూర్తి చేయకపోతే ఖాతాదారులకు సంబంధించిన లాకర్లు సీజ్ అయ్యే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన గడువును రిజర్వు బ్యాంక్ పలుమార్లు పొడిగించింది. కొత్త అగ్రిమెంట్లలో బ్యాంక్ నిర్లక్ష్యం వల్ల లాకర్లో భద్రపరచిన వస్తువులకు సంబంధించి చట్టపరంగా ఎలా ముందుకెళ్లాలనే అంశాల్లో మార్పులు తీసుకొచ్చారు. లాకర్ల విషయంలో నిరంతరం వస్తున్న కంప్లెయింట్ల దృష్ట్యా రిజర్వు బ్యాంక్ లాకర్ పాలసీలో మార్పులు తీసుకురావాలని నిర్ణయించింది. మార్పు చేసిన నిబంధనలు కస్టమర్లకు రక్షణను పెంచటంతో పాటు పారదర్శకత పెంపు, చట్టపరమైన సమస్యలను పరిష్కారానికి వెసులుబాట్లు కల్పించబడ్డాయి. కొత్త రూల్స్ ప్రకారం లాకర్‌లోని వస్తువులను భద్రపరచడం బ్యాంకు బాధ్యత. 2025 డిసెంబర్ నాటికి కొత్త లాకర్ అగ్రిమెంట్లపై ఖాతాదారులు సంతకం చేయకపోతే వారికి లాకర్ల యాక్సెస్ నిలిపివేయవచ్చు, అలాగే కొన్నిసార్లు బ్యాంక్ సదరు వ్యక్తికి సంబంధించిన లాకర్లను సీజ్ చేసే ప్రమాదం కూడా ఉంది. అందుకే కస్టమర్లు వెంటనే తమ లాకర్లు ఉన్న బ్యాంక్ శాఖలను సంప్రదించి దీనికి సంబంధించిన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాల్సి ఉంటుంది. బ్యాంకులు ఈ సమాచారాన్ని ఈమెయిల్స్, ఫోన్ మెసేజెస్ ద్వారా అందిస్తూ వెంటనే స్పందించి అగ్రిమెంట్లను అప్ గ్రేడ్ చేసుకోవాలని సూచిస్తున్నాయి.

# టీమిండియాలోకి రీఎంట్రీ నా లక్ష్యం.. నన్ను నేను సెలక్ట్ చేసుకోలేను కదా: ఉమేశ్ యాదవ్

- భారత జట్టులోకి మళ్లీ రావాలని ఉమేశ్ యాదవ్ ఆకాంక్ష
- దేశవాళీ క్రికెట్‌లో రాణింపు ద్వారా చోటు దక్కించుకుంటానని వెల్లడి
- 2023 టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ తర్వాత జట్టుకు దూరం
- ఫిట్‌నెస్‌పై దృష్టి సారించి, పోటీ క్రికెట్ ఆడతానన్న ఉమేశ్
- కొన్ని జరగాల్సినవి జరుగుతాయంటూ తన ప్రస్థానం గుర్తుచేసుకున్న పేసర్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత సీనియర్ ఫాస్ట్ బౌలర్ ఉమేశ్ యాదవ్ మరోసారి జాతీయ జట్టులోకి వచ్చేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం జట్టుకు దూరంగా ఉన్నప్పటికీ, దేశవాళీ క్రికెట్‌లో రాణించి, ఫిట్‌నెస్ నిరూపించుకుని తిరిగి భారత జట్టులో స్థానం సంపాదించేందుకు తీవ్రంగా శ్రమిస్తానని 37 ఏళ్ల ఉమేశ్ స్పష్టం చేశారు. ఉమేశ్ యాదవ్ చివరిసారిగా 2023లో జరిగిన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు తరఫున ఆడారు. ఆ మ్యాచ్‌లో అతను 40 ఓవర్లు బౌలింగ్ చేసి 131 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు మాత్రమే తీశారు. ఆ తర్వాత పేలవ ఫామ్, గాయాలు, యువ బౌలర్ల రాకతో అతనికి జట్టులో అవకాశాలు తగ్గిపోయాయి.

ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, "టీమిండియాలో మళ్లీ చోటు కోసం ప్రయత్నాలు చేస్తున్నాను. అయితే, నన్ను నేను ఎంపిక చేసుకోలేను కదా?" అంటూ ఉమేశ్ యాదవ్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. "పోటీ క్రికెట్ ఆడి, పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి రావడానికి నా వంతు కృషి చేస్తాను. నేను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పుడు, అసలు భారత జట్టుకు ఆడతానని ఊహించలేదు" అని తన ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. తాను సహజసిద్ధమైన ఫాస్ట్ బౌలర్‌నని, చిన్నప్పటి నుంచే వేగంగా బంతులు వేసేవాడినని ఉమేశ్ తెలిపారు. "నేనెప్పుడూ ఏ అకాడమీకి వెళ్లి ప్రత్యేక శిక్షణ తీసుకోలేదు. అందుకే జాతీయ జట్టుకు ఆడతానని అనుకోలేదు. ఎవరో చెబితే నెమ్మదిగా వివిధ టోర్నీలలో ఆడాను. అలా క్రమంగా ఒక బొగ్గుగని కార్మికుడి కుమారుడైన నేను భారత్‌కు ఆడాను. కొన్ని జరగాల్సినవి జరుగుతాయని నేను నమ్ముతాను. ఫాస్ట్ బౌలర్లు సహజంగానే ఉంటారని నేను ఎప్పుడూ చెబుతుంటాను" అని ఉమేశ్ వివరించారు.

# ఆ రెండు స్థానాలపై సందిగ్ధత: ఇంగ్లాండ్‌తో తొలి టెస్ట్.. రవిశాస్త్రి ప్లేయింగ్ 11 ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20 నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య ప్రారంభం కానున్న 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. 2025-2027 టెస్ట్ సైకిల్ లో భాగంగా ఇరు జట్లకు ఇదే తొలి సిరీస్. ఇప్పటికే ఇరు జట్లు లీడ్స్ చేరుకొని తొలి టెస్ట్ గెలుపే లక్ష్యంగా ప్రాక్టీస్ లో చెమటోడుస్తున్నాయి. శుక్రవారం (జూన్ 20) లీడ్స్ వేదికగా హెడ్డింగ్లీ వేదికగా జరగనున్న ఈ టెస్టులో ఇంగ్లాండ్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. మరోవైపు టీమిండియా పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ అయినా ఇస్తారో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సంగతి పక్కన పెడితే ఈ మ్యాచ్ లో భారత్ ఎలాంటి ప్లేయింగ్ 11 తో బరిలోకి దిగుతుందో ఆసక్తికరంగా మారింది. భారత మాజీ కోచ్ రవిశాస్త్రి ఇంగ్లాండ్ తో టీమిండియా ఆడబోయే తన జట్టును ప్రకటించాడు. శాస్త్రి తన జట్టులో 5 గురు బ్యాటర్లు.. ఒక వికెట్ కీపర్.. ఇద్దరు ఆల్ రౌండర్లు.. ముగ్గురు స్పెషలిస్ట్ సీమర్లను ఎంచుకున్నాడు. ఓపెనర్లుగా జైశ్వాల్ తో పాటు రాహుల్ ను ఎంచుకున్నాడు. మూడో స్థానంలో అభిమన్యు ఈశ్వరన్ కాకుండా సూపర్ ఫామ్ లో ఉన్న సాయి సుదర్శన్ కు ఛాన్స్ ఇచ్చాడు. కోహ్లీ స్థానంలో నాలుగో స్థానంలో గిల్ ఆడాల్సిందిగా సూచించాడు. 8 ఏళ్ళ తర్వాత భారత జట్టులోకి ఎంపికైన కరుణ్ నాయర్ ను ఐదో స్థానానికి ఎంపిక చేశాడు. వికెట్ కీపర్ గా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఆరో స్థానంలో ఆడనున్నాడు. స్పిన్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాను సెలక్ట్ చేశాడు. ఎనిమిదో స్థానంలో శాస్త్రి ఎటూ తేల్చుకోలేకపోయాడు. శార్దూల్ ఠాకూర్, నితీష్ రెడ్డి మధ్య ఎంపిక కష్టతరమైనదని తెలిపాడు. ముగ్గురు ఫాస్ట్ బౌలర్లతో పాటు శార్దూల్ ఠాకూర్‌ను జట్టులోకి తీసుకుంటాను. అని చెప్పిన శాస్త్రి.. నితీష్ 12 నుంచి 14 ఓవర్లు బౌలింగ్ చేసినట్టయితే అతనికి ఛాన్స్ ఇస్తానని అన్నాడు. బౌలింగ్ అటాక్ విషయానికి వస్తే.. లీడ్స్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్లేయింగ్ ఎలెవన్‌లో ముగ్గురు పేసర్లు ఉండాలని శాస్త్రి చెప్పాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణలను ఎంపిక చేశాడు. ఒకవేళ లీడ్స్‌లో వాతావరణం మేఘావృతంగా ఉంటే, మేనేజ్‌మెంట్ ప్రసిద్ కృష్ణ కంటే అర్ష్‌దీప్ సింగ్‌కు ఛాన్స్ ఇవ్వాలని తన అభిప్రాయాన్ని చెప్పాడు. 2007లో చివరిసారిగా టీమిండియా ఇంగ్లాండ్ గడ్డపై టెస్ట్ సిరీస్‌ను గెలుచుకుంది.

# ఒకే గ్రూప్‌లో ఇండియా, పాకిస్థాన్.. 2026 మహిళల టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ఫ్యాన్స్ కు ఐసీసీ మరో గుడ్ న్యూస్ చెప్పింది. బుధవారం (జూన్ 18) 2026 మహిళల టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇంగ్లాండ్ వేదికగా జరగనున్న వరల్డ్ కప్ జూన్ 12 నుండి జూలై 5 వరకు జరుగుతుంది. లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ఫైనల్ జరుగుతుంది. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లాండ్ జట్టు శ్రీలంకతో తలపడనుంది. ఈ మ్యాచ్ బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతుంది. మహిళా క్రికెట్ లో తొలిసారి తొలిసారిగా 12 జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయి. దీంతో మహిళా ప్రపంచ కప్ చరిత్రలో ఇదే అతి పెద్ద ఎడిషన్ కాబోతుంది. మొత్తం 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూప్ లో ఆరు జట్లు ఉంటాయి. గ్రూప్ 1లో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, ఇండియా, పాకిస్థాన్ ఉన్నాయి. మరో రెండు జట్లు గ్లోబల్ క్వాలిఫైయర్ ఆడి అర్హత సాధిస్తాయి. గ్రూప్ 2లో ఇంగ్లాండ్, డిఫెండింగ్ ఛాంపియన్స్ న్యూజిలాండ్, శ్రీలంక, వెస్టిండీస్ ఉన్నాయి. మరో రెండు జట్లు గ్లోబల్ క్వాలిఫైయర్ ఆడి అర్హత సాధిస్తాయి. ప్రతి గ్రూప్ నుండి అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సెమీ ఫైనల్ కు చేరుకుంటాయి. జూన్ 30, జూలై 2 తేదీలలో వరుసగా రెండు సెమీ ఫైనల్స్ జరుగుతాయి. ది ఓవల్ సెమీ ఫైనల్ కు ఆతిథ్యమిస్తుంది. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ జూన్ 14 న ఎడ్జ్ బాస్టన్ లో జరగనుంది. జూన్ 17 క్వాలిఫయర్ తో ,జూన్ 21 న సౌతాఫ్రికాతో, జూన్ 25 న క్వాలిఫయర్ తో, జూన్ 28 న ఆస్ట్రేలియాతో తలబడాల్సి ఉంది. ఎడ్జ్‌బాస్టన్, హాంప్‌షైర్ బౌల్, హెడింగ్లీ, ఓల్డ్ ట్రాఫోర్డ్, ది ఓవల్, బ్రిస్టల్ కౌంటీ గ్రౌండ్, లార్డ్స్‌లో మ్యాచ్ లు జరుగుతాయి. టోర్నీలో మొత్తం 33 మ్యాచ్ లు జరుగుతాయి. ఐపీఎల్ 2026 తర్వాత ఈ టోర్నమెంట్ జరగనుంది. ఐపీఎల్ కు ముందు భారత్ వేదికగా మెన్స్ టీ20 వరల్డ్ కప్ జరుగుతుంది.

## అవ్నీత్ కౌర్ మండుతున్న ఆరెంజ్ దుస్తులలో వేడిని పెంచింది



# వివాహంతో అఖిల్ కెరీర్ మారబోతుందా?



ఇటీవలే అక్కినేని వారసుడు అఖిల్ వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. ముంబైకి చెందిన జైనబ్ రవ్జీని వివాహం చేసుకుని ఓ ఇంటి వాడయ్యాడు. బ్యాచ్లర్ లైఫ్ కి గుడ్ బై చెప్పేసాడు. మరి ధాంపత్య జీవితం అఖిల్ కెరీర్ ని మార్చే అవకాశం ఉందా? బ్యాచిలర్ లైఫ్ కంటే మ్యారీడ్ లైఫ్ అతడి వృత్తిగత జీవితాన్ని ట్రాక్ లో పెట్టే అవకాశం ఉందా? అంటే అవుననే అనాలి. 'అఖిల్' అనే చిత్రంతో హీరోగా లాంచ్ అయిన అఖిల్ కు తొలి చిత్రం తేడా కొట్టింది. అక్కినేని వారసుడు గ్రాండ్ గా లాంచ్ అయిన అంచనాలు అందుకోలేకపోయాడు. అటుపై నటించిన హలో యావరేజ్ గా ఆడింది. మిస్టర్ మజ్ను ప్లాప్ అయింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచలర్ మాత్రం అఖిల్ ప్లాప్ ల బారి నుంచి బయట పడేసింది. ఆ సినిమా మంచి ఫలితాలే సాధించింది. కానీ అక్కినేని ఫ్యామిలీ రేంజ్ హిట్ కాదది.

దీంతో 'ఏంజెట్' కోసం అఖిల్ చాలా శ్రమపడ్డాడు. సిక్స్ ప్యాక్ లుక్...భారీ యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో చేసిన చిత్రమిది. కట్ చేస్తే అన్ని సినిమాల కంటే దారుణమైన ఫలితాన్ని అందించింది. ఇలా నటించిన ఐదు సినిమాల్లో రెండు మాత్రమే ఊరటనిచ్చాయి. ఇదంతా అఖిల్ పెళ్లికి ముందు జరిగింది. అంటే అఖిల్ కెరీర్ లో ఫస్ట్ ఇన్నింగ్స్ ఇలా ముగిసింది. సెకెండ్ ఇన్నింగ్స్ జైనబ్ రవ్జీ జీవితంలోకి రావడంతో మొద లైంది. జీవిత భాగస్వామి రాకతో కెరీర్ లో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయంటారు. పాజిటివ్ కోణంలో చూస్తే జీవితం మరింత గొప్పగా ప్రశాంతంగా, సక్సెస్ పుల్ గా ఉంటుందని పెద్దలు చెప్పే మాట. ఆ ప్రకారం చూస్తే అఖిల్ ప్రోపెషనల్ కెరీర్ కి వివాహం కలిసి రావాలి. వివాహం అనంతరం రిలీజ్ అయ్యే తొలి సినిమా 'లెనిన్' . ప్రస్తుతం ఈ సినిమా ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

## గోల్డెన్ గ్లో: ఎ రేడియంట్ పోర్ట్రైట్ ఆఫ్ గాంభీర్యం



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com